ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో, పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 105 బుధవారం 07-5-2025


## ఆర్టీసి సమ్మె తాత్కాలిక వాయిదా




- మంత్రి పొన్నం ప్రభాకర్తో జెఏసి నేతల చర్చలు దీర్ఘకాలిక సమస్యలపై చర్చ సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని జెఏసి హెచ్చరిక

2లో

## మిస్ వరల్డ్ పోటీలతో పెరగనున్న హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ : రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ 2025 పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను కోరారు. హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న పోటీలు నెల రోజులు సాగనున్నాయన్నారు. ప్రభుత్వం స్పాన్సర్ చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

కాగా, హైదరాబాద్ లో ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులతో నేడు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని

మిగతా 2లో

# యుద్ధానికి సైరన్



- నేడు దేశవ్యాప్తంగా 259 ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్
- యుద్ధం వస్తే ప్రాణాలు కాపాడుకోవడంపై పౌరులకు అవగాహన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతోకేంద్రం చర్యలు హైదరాబాద్లోని నాలుగు ప్రాంతాల్లో సెక్యూరిటీ డ్రిల్స్


2


**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవా రం దేశవ్యాప్తంగా మాక్డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ క్రమంలో జమ్మూ, కశ్మీర్, ఉత్తరప్రదేశ్సహా పలు రాష్ట్రాల్లో మంగళవారమే మాక్డ్రిల్ ట్రయల్స్ నిర్వహించారు. బుధవారం నిర్వహించనున్న మాక్ డ్రిల్స్లో అధికారులతోపాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హెూంగార్డులు, ఎన్సిసి/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు / పాఠశాలల వి ద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నా రు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతోపా టు,విద్యార్థులు, యువకులు, ఎలా ప్రతి స్పందించాలో అవగాహన కల్పించాలని హెూంశాఖ ఒక సర్క్యులర్లో తెలిపింది. జాతీయ స్థాయిలో బు ధవారం జరగనున్న మాక్ డ్రిల్ను 259 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు.

# మన జలాలు మనకే

- సింధు జలాలు ఇప్పటి వరకు దేశం దాటి వెళ్లేవి
- ఇకపై భారతీయుల ప్రయోజనాలు, పురోభివృద్ధి కోసమే
- అవి మన భూభాగంలో పారుతాయి ప్రధానమంత్రి
- నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

2





### చేప ప్రసాద పంపిణీకి
## డేట్స్ ఫిక్స్

**హైదరాబాద్ :** వేదికగా ప్రతి ఏడాది నిర్వహించే ప్రసిద్ధ ఆయుర్వేద పద్ధతిలో చేప ప్రసాదం పంపిణీకి తేదీలు ఖరారయ్యాయి. ఈసారి జూన్ 8, 9 తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం జరగనుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారికి ఉపశమనం కలిగించే ఈ సంప్రదాయ చికిత్సలో పాల్గొనేందుకు లక్షలాది మంది రోగులు రావాల్సిన అవకాశముందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. దశాబ్దాలుగా చేప ప్రసాదాన్ని

మిగతా 2లో

## గాలి జనార్ధన్ దోషి.. సబిత నిర్దోషి



2లో

- ప్రధాన నిందితుడు గాలి సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10వేల చొప్పున జరిమానా వీడీ రాజగోపాల్కు అదనంగా నాలుగేళ్లు కారాగారం
- రిటైర్డ్ ఐఏఎస్ కృపానందంకు విముక్తి 15ఏళ్ల సుదీర్ఘ విచారణ తరువాత
- తీర్పు చంచల్గూడ జైలుకు దోషుల తరలింపు న్యాయం గెలిచింది, కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కా అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు : సబిత

## ఉగ్రవాదుల నెక్స్ట్ టార్గెట్ జైళ్లు హెచ్చరించిన నిఘా వర్గాలు



2లో

- జమ్మూ కశ్మీర్ అధికారులు అప్రమత్తం చేసిన నిఘా వర్గాలు
- అన్ని జైళ్లలోనూ భద్రతను పెంచిన ప్రభుత్వం హై ప్రొఫైల్ ఉన్న జైళ్లకు ఎక్కువ బెడద

## వాళ్లను నమ్మొద్దని కెసిఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు : కెటిఆర్



2

- మిస్వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ముస్తాబు
- 10 ప్రాంతాల్లో డ్రోన్లపై నిషేధం అతిథులకు సాంప్రదాయరీతిలో స్వాగతం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి
- అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం
- శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగత ఏర్పాట్ల పరిశీలన

## సుందరాంగుల సందడి



**హైదరాబాద్:** మిస్ వరల్డ్ పో టీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి వచ్చే అథితులకు విమానాశ్రయంలో తెలంగాణ సాం ప్రదాయ పద్ధతిలో ఆహ్వానం పలకాలని, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏ ర్పాట్లు చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సందర్శించి, స్వాగత సత్కారాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. మిస్ వరల్డ్ వేడుకలకు వచ్చే సుందరీమణులు, ప్రతినిధులు,

మిగతా 2లో

# యుద్ధానికి సైరన్



ఈ డ్రిల్స్ కు సంబంధించి మంగళవారం జరిగిన సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సివిల్ డిఫెన్స్ చీఫ్స్ ఉన్నారు. 2010 లో నోటిఫై చేసిన 244 సివిల్ డిఫెన్స్ డిస్ట్రిక్ట్ పైనా ప్రత్యేక దృష్టి సారించారు. రాజస్థాన్, పంజాబ్, జమ్ముకశ్మీర్, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లోని జిల్లాలే ప్రధానంగా అందులో ఉన్నాయి. 259 లొకేషన్లను మూడు కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ 1లో 13, కేటగిరి2 లో 201, కేటగిరి 3లో 45 ప్రాంతాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్, విశాఖ పట్నాన్ని ఎంపిక చేశారు. 1971లో తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) , పశ్చిమ పాకిస్థాన్ లో పోరాడాల్సి రావడంతో దేశ వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేశారు. అంతకు ముందు 1962,65 యుద్ధాల సమయంలో కూడా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించడం ఇదే మొదటి సారి.

**పౌరుల ఆత్మరక్షణ కోసమే మాక్‌డ్రిల్**

శత్రుయుద్ధ విమానాలు , క్షిపణులు,డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం , ఆత్మరక్షణ కోసం మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. గగనతల దా డుల హెచ్చరిక వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు , వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను వినియో గంలోకి తెచ్చేందుకు కంట్రోల్‌రూమ్‌లు, షాడో కంట్రోల్‌రూమ్‌ల పనితీరును పరీక్షించేందుకు మాక్‌డ్రిల్ నిర్వహిస్తారు. బ్లా క్‌అవుట్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను నేర్పించడం, వాటి ప్రభావాన్ని అంచనా వేయడం కోసం ఈ డ్రిల్స్ ఉపయోగపడతాయి. ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ప్లాన్లప నితీరును అంచనా వేసుకోవడానికి ఇవి అవకాశం కల్పిస్తాయి. బుధవారం డ్రిల్స్‌లో కీలక పరిశ్రమలు, ప్రభుత్వ భవనాలు, సైనిక ఔట్‌పోస్టులను విద్యుత్ స్టేషన్లు,
కమ్యూనికేషను హబ్స్ కేమోప్లాజ్ చేయడాన్ని కూడా సాధన చేయనున్నారు. ఉపగ్రహాలు, ఇతర గగనతల నిఘా నుంచి తప్పించడానికి ఇలా చే యనున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి మాక్‌డ్రిల్స్‌ను కొన్ని దేశాలు నిర్వహించాయి. 2025 మార్చిలో తైవాన్‌లో నిర్వహించారు. ఇక జపాన్‌లో 2023 నవంబర్‌లో జరిగాయి. ఫిన్లాండ్‌లో కూడా రష్యా ఆక్రమణ భయంతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కాగా బుధవారం నాడు ప్రత్యేకించి సరిహద్దు రాష్ట్రాల్లో శత్రువుల విమానాల దాడి సమయంలో తమను తాము రక్షించుకునే విధానంపై పౌరులు, విద్యార్థులకు ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఎయిర్ రైడ్ సైరన్స్ పనితీరును పరీక్షించడం, సైరన్ ఇచ్చి ప్రజలను ఎలా అప్రమత్తం చేయాలనే అంశంపైనా ప్రధానంగా మాక్‌డ్రిల్ నిర్వహించనున్నారు. ఒడిశాలో పూరీ రథయాత్ర దృష్ట్యా పోలీసులు ప్రత్యేక నిఘా ఏరాపటు చేయడంతో పాటుగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

**నేడు హైదరాబాద్‌లో మాక్ డ్రిల్**

నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో డిఫెన్స్ మాక్ డ్రిల్ బుధవారం నిర్వహించనున్నారు. ఇందులో భాగం గా నగరమంతా సైరన్ల మోత మోగనుంది. సైరన్ వినిపించగానే బహిరంగ ప్రాంతాల్లో ఉన్న ప్రజ లు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. సాయం త్రం 4.15 గంటలకు నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్, డిఆర్‌డివో, మౌలాలి ఎన్ఎఫ్‌సిలో మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ, వైద్య, రెవెన్యూ, స్థానిక అధికారులు ఆయా ప్రాంతాలకు చేరుకుంటారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజల కు అవగాహన కల్పిస్తారు. ఈ మాక్ డ్రిల్‌లో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసులు పాల్గొననున్నాయి. సాయంత్రం 4 గంటలకు నగరమంతా సైరన్లు మోగించనున్నా రు. అన్ని కూడళ్లలో రెండు నిమిషాల పాటు సైరన్‌లు మోగనున్నాయి. సైరన్ రాగానే ఎలక్ట్రిక్ పరికరాలు, లైట్లు, స్టవ్‌లు ఆపాలని అధికారులు సూచించారు.

# మన జలాలు మనకే

**న్యూఢిల్లీ :** "సింధునదీ జలాలు ఇదివరకు దేశం దాటి వెళ్లేవి. ఇప్పుడు బయటకు వెళ్లకుండా దేశ ప్రయోజనాలకే వినియోగమవుతాయి" అని ప్రధాని మో డీ మంగళవారం స్పష్టం చేశారు. ఎబిపి న్యూస్ ఈవెంట్‌లో పాల్గొన్న మోడీ పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మీడియాలో ఈ మధ్య జలాలపై జోరుగా చర్చ సా గుతోందని, గతంలో భారతీయ హక్కులు విదేశాల్లో ఉప్పొంగేవని, కానీ ఇక ముందు భారతీయ భూభాగంలో పారే జలాలు ఇక్కడి ప్రజల ప్రయోజనం కో సం, వారి పురోగభివృద్ధి కోసమే మన భూభాగంపైనే ఉప్పొంగి ప్రవహిస్తాయ ని అన్నారు. దశాబ్దాల నాటి సింధుజలాల ఒప్పందం రద్దు అయిన తరువాత బహిరంగంగా దానిపై మోడీ వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి. తమ ప్రభుత్వం గత పదేళ్లలో దేశ ప్రయోజనాల కోసం అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుందని, కా నీ గత ప్రభుత్వాలు ఈ విధంగా దృఢమై న నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకంజ వేశాయని వ్యాఖ్యానించారు. ఏదైనా ము ఖ్యమైన నిర్ణయం తీసుకునేటప్పుడు ప్ర పంచం ఏం ఆలోచిస్తోందో అని ప్రజలు యోచిస్తుంటారని పేర్కొన్నారు. గత ప్ర భుత్వాలు నిర్ణయం తీసుకునే ముందు తాము ఓట్లు పొందగలుగుతామా లేదా తమ పదవి పదిలమా లేదా అని ఆలోచించేవని అందువల్లనే ముఖ్యమైన సం స్కరణలు ఆలస్యమయ్యేవని విమర్శించారు. ఈ విధంగా ఏదేశం ముందుకు వెళ్లలేదని ప్రధాని పేర్కొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలతో పెరగనున్న హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ : రేవంత్ రెడ్డి

అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను స్పష్టం చేశారు. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# సుందరాంగుల సందడి

ఇతర అతిథులకు స్వాగత ఏర్పాట్లను మంత్రి జూపల్లి స్వయంగా పర్యవేక్షించారు. జీఎంఆర్ ప్యాసెంజర్ ఎక్స్పీరియన్స్, పర్యాటక శాఖ, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, సీఐఎస్ఎఫ్ అధికారులతో సమీక్షించారు. విమానాశ్రయాన్ని మరింత అందంగా ముస్తాబు చేయాలని, పూలు, మామిడి, అరటి తోరణాలతో సుందరంగా అలంకరించాలని సూచించారు. ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ క్లియరెన్స్‌ను త్వరగా పూర్తి చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన మిస్ ఇండియా నందిని గుప్తా, మిస్ మెక్సికో మార్లే లీల్ సర్వాంతేస్ తో భేటీ అయ్యారు.

# వాళ్లను నమ్మొద్దని కెసిఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు : కెటిఆర్

ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారని.. అయినా వినకుండా కాంగ్రెస్ ను గెలిపించారని.. ఇప్పుడు అనుభవిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ అన్నారు. తెలంగాణ దివాళా తీసిందని సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీనీ, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం.. ఇంకా భరిస్తామని, కానీ తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం పెట్టినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి.. అత్యంత అసమర్థ, దక్షతలేని సిఎం అని నిన్నటి వ్యాఖ్యలతో తేలిపోయిందని కెటిఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలకు రూ.250 కోట్లు పెట్టడానికి డబ్బులు ఉన్నాయి కానీ.. రిటైర్ అయిన ఉద్యోగులకు ఇవ్వడానికి డబ్బులు లేవా? అని మండిపడ్డారు. నిన్ను కోసుకొని తినడం కాదు.. నువ్వే రాష్ట్రాన్ని పీక్కొని తింటున్నావ్%8%% సర్కార్ నడుపుతున్నావా? సర్కస్ నడుపుతున్నావా? అంటూ రేవంత్ రెడ్డిపై ఫైరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం అసలు, వడ్డీ కలిపి నెలకు చెల్లించే అప్పు కేవలం రూ.2000 కోట్లు మాత్రమేనని, ఇది కాగ్ లెక్క..మీ లాగా కాకి లెక్క కాదన్నారు. చెప్పులు ఎత్తుకపోవడానికి వేరే పార్టీ వాళ్ళు రెడీగా ఉన్నారని.. ఢిల్లీకి మూటలు మోయడానికి పోతే దొంగ లెక్కనే చూస్తారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి స్పెషల్ ఫ్లైట్స్, లగ్జరీ ప్రయాణాలు అన్ని ప్రజలు చూస్తున్నారని.. ఎకానమీ క్లాస్‌లో ప్రయాణం చేస్తున్నానని సిఎం అంటున్నారని, దమ్ముంటే 43 సార్లు వెళ్లిన ఢిల్లీ ప్రయాణాల ఖర్చు మీద శ్వేతపత్రం విడుదల చెయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. "ఫోర్త్ సిటీలో 2000 ఎకరాలు ఎట్లా కొన్నావు?. నీ అన్నదమ్ములు, నీ బామ్మర్ది, నీ కుటుంబ సభ్యులు అందరి ఆదాయం పెంచుకున్నావు. కానీ రాష్ట్ర ఆదాయం ఎందుకు పెరగలేదు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి లీటర్ రూ.200 చేసి సంపద పెంచాలని అనుకుంటున్నాడు, ధరలు పెంచడం కాదు.. బుర్ర పెంచు.. సంపద పెంచే ఆలోచన చేయి" అని సిఎం రేవంత్ పై కెటిఆర్ ధ్వజమెత్తారు.

# ఆర్‌టిసి సమ్మె తాత్కాలిక వాయిదా

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఆర్‌టి సి కార్మికులు బుధవారం నుండి జరుప తలపెట్టి న సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మం త్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్‌టిసి జెఎసి నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేస్తున్నట్లు జెఎసి నేతలు ప్రకటించారు. తమ డి మాం డ్లు నేరవేర్చా లని, లేనిపక్షంలో మే 7 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని ఆర్‌టిసి జెఎసి నాయకులు ప్రభుత్వానికి, ఆర్‌టిసి యాజమాన్యానికి నో టీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో మంగళవారం సచివాలయ ంలో సి పిఐ రా ష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాం బశివరా వు, జెఎసి నేతలను మంత్రి పొన్నం ప్ర భాకర్ వద్ద కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మం త్రితో జరిగిన జెఎసి నేతల చర్చల్లో ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరాం, దేవరకద్ర ఎంఎల్‌ఎ జి. మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు. చర్చల సందర్భం గా ఆర్‌టిసి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని జెఎసి నేతలు ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఈ సమస్యలన్నింటిని ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామ ని, ఆర్‌టిసి శ్రేయస్సు దృష్ట్యా సమ్మె విరమించాలని కోరడంతో జెఎసి నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ జెఎసి నేతలకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రితో జరిపిన చర్చల్లో జెఎసి నేతలు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఎస్. బాబు, డి ప్యూటీ జనరల్ సెక్రటరి పి. అప్పారావు, టిఎం యు అధ్యక్షులు ఎఆర్ రెడ్డి, టిజెఎంయు రాష్ట్ర అధ్యక్షులు డివికె రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జిపిఆర్ రెడ్డి, ఎన్ఎంయు నాయకులు వి. బాబు, బికెయు నాయకులు ఎ. రాములు పాల్గొన్నారు.

**మళ్లీ సమ్మెకు దిగుతాం..**

సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని ఆర్‌టిసి జెఎసి ప్రకటించింది. మంత్రితో చర్చలు జరిపిన అనంతరం జెఎసి నేత లు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్‌టిసి సమ్మెను వాయిదా వేస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని వెల్లడించింది. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని, ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలం గా స్పందించిందని, ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్‌టిసికి ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారని, కారుణ్య నియామకాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని చెప్పామని, విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు.'సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించినట్లు జెఎసి నేతలు తెలిపారు. ప్రస్తుతానికి సమ్మెను వాయిదా వేస్తున్నాం, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని జెఎసి నేతలు చెప్పారు.

# ఉగ్రవాదుల నెక్ట్స్ టార్గెట్ జైళ్లు హెచ్చరించిన నిఘా వర్గాలు

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి తరువాత జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. ఉగ్రదాడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన నిఘా వర్గాలు తాజాగా ఉగ్రవాదులు మరోసారి దాడులకు పాల్పడవచ్చని హెచ్చరికలు జారీ చేశాయి. అయితే ఈసారి భద్రతా దళాలు, పర్యాటకులు, సామాన్య ప్రజల టార్గెట్‌గా కాకుండా.. జైళ్లలో ఉన్న ఉగ్రవాదులు టార్గెట్‌గా దాడులు జరగవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. జమ్మూకాశ్మీర్‌లోని పలహ్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి యావత్ భారత దేశాన్ని కలిచి వేసింది. పచ్చని ప్రకృతిని ఆస్వాధించేందుకు వెళ్లిన సుమారు 28 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. మతాన్ని అడిగి మరీ ఒక్కొక్కరి దారుణంగా కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడి తరువాత జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. భారత్-పాకిస్తాన్ సరిహద్దులో నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైనికులు జరుపుతున్న కాల్పులను భారత్ సైన్యం సమర్థవంతంగా తిప్పి కొడుతోంది. మరోవైపు ఉగ్రదాడిపై దర్యాప్తును ముమ్మరం చేసిన నిఘా వర్గాలు కీలక విషయాలను రాబడుతున్నారు. తాజాగా ఉగ్రవాదులు మరోసారి దాడులకు పాల్పడవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈసారి భద్రతా దళాలు, పర్యాటకులు, సామాన్య ప్రజల టార్గెట్‌గా కాకుండా.. జైళ్లలో ఉన్న ఉగ్రవాదులు టార్గెట్‌గా దాడులు జరగవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. శ్రీనగర్ సెంట్రల్ జైలు, జమ్మూలోని కోట్ బల్వాల్ జైలు వంటి జైళ్లపై ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో జైళ్ల భద్రతను మరింత పటిష్ఠం చేసింది సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ . ప్రస్తుతం జమ్ముకశ్మీర్ జైళ్లలో హై-ప్రొఫైల్ ఉగ్రవాదులు, ఓవర్ గ్రౌండ్ వర్కర్లు , ఉగ్ర సంస్థల స్లీపర్ సెల్ సభ్యులు ఉన్నారు. ఓవర్ గ్రౌండ్ వర్కర్లు ఉగ్రవాదులకు లాజిస్టికల్ సహాయం, ఆశ్రయం, రవాణాకి సాయం చేస్తూ వివిధ కేసుల్లో అరెస్ట్ అయ్యారు. వారి ద్వారా తమ సమాచారం బయటకు వస్తుందన్న కోణంలో ఉగ్రవాదులు జైళ్లను టార్గెట్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

# చేప ప్రసాద పంపిణీకి డేట్స్ ఫిక్స్

పంపిణీ చేస్తూ వస్తోన్న బత్తినీ కుటుంబం ఈ కార్యక్రమాన్ని సేవా భావంతో నిర్వహిస్తోంది. వారు పేర్కొన్నట్టు ఈసారి సుమారు 5 నుంచి 6 లక్షల మంది రోగులు హాజరవుతారని భావిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచీ అనేక మంది రోగులు హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

ఈ చేప ప్రసాదం విధానం ప్రత్యేకంగా ఉంటుంది. చిన్న చేపలో ఓ ఆయుర్వేద మందును ఉంచి రోగి మింగేలా చేస్తారు. దీన్ని తీసుకునే ముందు, తరువాత కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది. ఉదాహరణకి, మాంసాహారం మానేయడం, కొన్ని రోజులపాటు ప్రత్యేక ఆహారం తీసుకోవడం అవసరం. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో వచ్చే రోగులకు అనుగుణంగా క్యూలైన్లు, తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సంప్రదాయ చికిత్సను కొందరు వైద్య నిపుణులు స్వీకరించకపోయినా, అనేక మంది దీన్ని ఒక ఆశాజ్యోతి లా భావిస్తున్నారు. ఆధునిక వైద్యం పనిచేయని సందర్భాల్లో అలాంటి ప్రత్యామ్నాయ చికిత్సల వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రతి ఏడాది జరిగే ఈ కార్యక్రమం బత్తినీ కుటుంబం అందించే నిస్వార్థ సేవకు ప్రతీకగా మారింది. ఈసారి కూడా ప్రభుత్వ సహకారంతో మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. వంశపారంపర్యంగా కూడా వచ్చే ఛాన్సుఇటీవల ఆస్తమా వ్యాధి చాలా మందిని వేధిస్తోంది. మనం గమనిస్తే పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత జీవన శైలి, పెరుగుతున్న వాయు కాలుష్యం, పట్టణ జీవితం వంటి అంశాలు ఆస్తమా కేసులు పెరగడానికి ముఖ్య కారణాలు అవుతున్నాయి. ఇది ఊపిరితిత్తుల్లో తలెత్తే ఇబ్బంది. ఆస్తమా ఉన్నప్పుడు శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది, ఛాతి బిగుసుకుపోతుంది, దానితోపాటు దగ్గు, తుమ్ములు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయి. చలి కాలంలో అయితే దీనివల్ల బాగా ఇబ్బంది పడతారు. ఈ వ్యాధి వంశపారంపర్యంగా కూడా వచ్చే ఛాన్సుంది. పిల్లలలో చిన్నతనంలోనే మొదలై, సరైన చికిత్స లేకుండా ఉంటే, పెద్దయ్యాక కూడా అదే సమస్య కొనసాగే ప్రమాదం ఉంటుంది. కొందరిలో వయసు పెరిగేకొద్దీ సర్దిపోతుంది కానీ అందరిలో అలానే జరగనిది.

ఆస్తమా రావడానికి కారణాలు చాలా ఉంటాయి. పొగ, దుమ్ము, వాసనలతో నిండిన పరిస్థితులు, చల్లని ఆహారం, ఫ్రిజ్ వాటర్, బాడీ స్ప్రేలు, దోమల కొయ్యిల్స్, ఫ్లవర్స్ పుప్పొడి వాసనలు, పెంపుడు జంతువుల జుట్టు వంటివి దీనికి దోహదం చేస్తాయి. కొన్ని మందులు, తినే పదార్థాలు కూడా అలెర్జీకి కారణమవుతూ ఈ సమస్యను మరింత పెంచుతాయి. ఇది ఒక దీర్ఘకాలిక వ్యాధి. అందుకే క్రమం తప్పకుండా మందులు వాడడం చాలా అవసరం. ఆయాసం లేదంటే మందులు మానేయడం చాలా పొరపాటు. ఎందుకంటే లోపల శ్వాసనాళాల్లో నెమ్మదిగా మార్పులు వచ్చి శాశ్వతంగా మిగిలిపోతాయి.

ఆ మార్పులు తర్వాత శ్వాస సమస్యలను మరింత బిగింతగా మార్చేస్తాయి. అందుకే వైద్యుడు చెప్పిన విధంగా మందులు వాడుతూ ఉండాలి. ఆస్తమా ఉన్న పిల్లలు కూడా మిగిలిన పిల్లల మాదిరిగానే సాధారణ జీవితాన్ని గడపవచ్చు. పెరుగుదలలోనూ తేడా ఉండదు. ఈ వ్యాధిని జాగ్రత్తగా నియంత్రిస్తే, వారిలో ఆత్మవిశ్వాసం తగ్గకుండా, ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇంకా చాలా మందికి ఓ అపోహ ఉంది.

చేప మందు వాడితే ఆస్తమా పోతుందన్న భావన. కానీ దీన్ని మరియు వైద్యులు ఖండిస్తున్నారు. శాస్త్రీయంగా చూస్తే, చేప మందుతో ఆస్తమా తగ్గుతుందన్న ఎటువంటి ఆధారాలు లేవు. కొంతమందిలో దానికి ప్రతికూల ప్రభావాలే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అటువంటి మార్గాల వైపు వెళ్లడం అంత మంచిది కాదు. ఆస్తమా ఉన్నవాళ్లు వ్యాయామం మానేయడం కాదు, మరింత చేస్తే మంచిదే. శరీరంలో రక్త ప్రసరణ బాగుంటే, ఊపిరితిత్తులకు ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది.

ఇలా ఉండటం వల్ల ఆస్తమా ఎటాక్స్ తగ్గుతాయి. అదే విధంగా యోగా, ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. వీటివల్ల శ్వాసను నియంత్రించే శక్తి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. ఇంకో ముఖ్యమైన విషయం, ఆస్తమాకు స్పెసిఫిక్‌గా ఎటువంటి వ్యాక్సిన్ లేదు. కానీ ఫ్లూ వచ్చినప్పుడు ఆస్తమా ఎక్కువగా అవుతుంది కాబట్టి ఫ్లూ వ్యాక్సిన్ వేయించడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల విషయంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి అన్ని చూస్తే, ఆస్తమా అనేది పూర్తిగా పోతుంది అనే చెప్పడం కష్టం. కానీ దాన్ని పూర్తిగా నియంత్రించడం మాత్రం సాధ్యమే. ఇందుకోసం ముందుగానే లక్షణాలు గుర్తించి, వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, జీవనశైలిలో మార్పులు తీసుకురావడం చాలా అవసరం.

# గాలి జనార్ధన్ దోషి.. సబిత నిర్దోషి

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా తీ వ్ర ప్రకంపనలు సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఒఎంసి) అక్రమాల కేసుకు సంబం ధిం చి నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం తన తుది తీర్పును మంగళవారం వెలువరించింది. దా దాపు 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ ప్రక్రియ అనంతరం న్యాయస్థానం ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గాలి జనార్దన్‌రెడ్డి, ఓఎంసీ ఎండి బివి శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు కె.మెఫజ్ అలీఖాన్, అప్పటి గనుల శాఖ డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌తో పాటు ఓఎంసీ కంపెనీని కూడా న్యాయస్థానం దో షులుగా నిర్ధారించింది.

గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపు రం మైనింగ్ కంపెనీకి రూ.2 లక్షలు జరిమానా విధించింది. తుది తీర్పు సందర్భంగా గాలి జనార్ధ న్ రెడ్డి తనకు చాలా కంపెనీలు ఉన్నాయని తనపై ఆధారపడి వేల మంది ఉన్నారని, శిక్ష రద్దు చేయాలని జడ్జిని వేడుకున్నాడు. అయితే ఈ విజ్ఞప్తుల్ని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకోలేదు. మరోవైపు, ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి న్యాయస్థానం ఊరట కల్పించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి గా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి కృపానందంలను నిర్దోషులుగా ప్రకటిస్తూ సిబిఐ కోర్టు తీర్పును వెలువరించింది. వీరిపై మోపిన అభియోగాలు నిరూపితం కాలేదని న్యాయస్థానం పేర్కొన్నట్లు సమాచారం. ఈ కేసులో ఎ1గా బివి శ్రీనివాసరెడ్డి, ఎ2గా గాలి జనార్దన్‌రెడ్డి, ఎ3గా వీడీ రాజగోపాల్, ఎ4గా ఓఎంసీ కంపెనీ, ఎ7గా కె.మెఫజ్ అలీఖాన్ దోషులుగా తేలారు. కాగా, ఎ8గా ఉన్న కృపానందం, ఎ9గా ఉన్న సబితా ఇంద్రారెడ్డి నిర్దోషులుగా బయటపడ్డారు.

ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే ఎ5 నిందితుడిగా ఉన్న అటవీశాఖ అధికారి లింగారెడ్డి మరణించారు. ఇక, మరో నిందితురాలిగా ఉన్న సీనియర్ ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని (ఎ6) తెలంగాణ హైకోర్టు 2022లోనే ఈ కేసు నుంచి పూర్తిగా డిశ్చార్జ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సంగతి విదితమే. ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందుకు మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. 15 ఏళ్ల పాటు విచారణ అనంతరం సిబిఐ కోర్టు కీలక తీర్పును వెల్లడించింది.

ఈ కేసులో ఐపిసి 120బి రెడ్ విత్ 420, 409, 468, 471లతో పాటు కొంతమందిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13 (2) రెడ్ విత్ 13 (1)(డి) కింద సిబిఐ అధికారులు అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో చాలా మంది సాక్షులను విచారించారు. సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్లను ఆధారంగా చేసుకుని సిబిఐ విచారణలో అంశాలను పరిగణన లోకి తీసుకున్న తర్వాతే మంగళవారం సిబిఐ కోర్టు ఈమేరకు తీర్పునిచ్చింది. 2007 జూన్ 18న ఓఎంసీకి లీజులు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగానే 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని తద్వారా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009, డిసెంబర్ 7న సిబిఐ అధికారులు కేసు నమోదు చేశారు. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేశారు. మొదటి ఛార్జిషీట్‌లోనే ఎ1, ఎ2లుగా ఉన్న గాలి జానార్దన్ రెడ్డి, ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి కలిసి అక్రమంగా ఓబులాపురం మైనింగ్స్‌ను తవ్వి వాటిని ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు రూ.844 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఆ ఛార్జిషీట్‌లో పొందుపర్చారు. ఈ కేసు లో దాదాపు 219 మంది సాక్షులను న్యాయస్థానం ముందు ఉంచి వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు.

వారి ఇచ్చిన స్టేట్‌మెంట్లను ఆధారంగా చేసుకుని ఈ కేసులో చాలా అంశాలు వెలుగులోకి వచ్చాయి. అనంతపురంలోని ఓబుళాపురంలో గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సిబిఐ ఆధారాలు సేకరించింది. అక్రమంగా తవ్వకాలు, రవాణా, ఎగుమతులు, విక్రయాల్లో పెద్ద ఎత్తున అవక తవకలు జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఎపి, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి ఆధారాలు, సాక్షాల సేకర ణతో 2014లో తుది చార్జిషీట్ దాఖలైంది. మరోవైపు డాక్యుమెంట్ ఎవిడేషన్‌ను కూడా న్యాయస్థానం ముందు సిబిఐ పెట్టింది. డాక్యుమెంట్ ఎవిడేషన్ కింద దాదాపు 3337 డాక్యుమెంట్లను కోర్టు ముందు ఉంచింది. ప్రభుత్వం కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా పెద్ద ఎత్తున మైనింగ్ చేపట్టినట్లు సిబిఐ గుర్తించింది. విదేశాలకు అక్రమంగా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేశారని, అక్రమ బినామీ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని సిబిఐ చార్జిషీట్‌లో పేర్కొంది. శిక్ష ఖరారు చేయడంతో నిందితుల్ని కోర్టు నుంచి చంచల్ గూడ జైలుకు తరలించారు. అయితే శిక్షను ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవ కాశం ఉంది. కానీ ఆ ప్రయత్నాలు జైల్లోనే ఉండి చేయాల్సి ఉంటుంది. కర్ణాటక రాజకీయాల్లో మరోసారి తన ప్రభావం చూపించాలని అనుకున్న ఆయనకు జైలు శిక్షపడటం కలకలం రేపుతోంది.

**కన్నీటితో కోర్టు మెట్లు ఎక్కా : సబిత**

తీర్పు అనంతరం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, చివరకు న్యాయమే గెలిచిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, 'పన్నెండున్నరేళ్ల క్రితం ఈ కేసు విషయంలో కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కాను. ఎలాంటి తప్పు చేయకపోయినా నన్ను ఈ కేసులో చేర్చడం తీవ్రంగా బాధించింది. అయితే, న్యాయవ్యవస్థ ద్వారా నాకు తప్పక న్యాయం జరుగుతుందని మొదటి నుంచి నమ్మాను. ఈ రోజు ఆ నమ్మకమే నిజమైంది' అని సబితా ఇంద్రారెడ్డి ఉద్వేగంగా తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా తాను ఎదుర్కొన్న మానసిక వేదనను ఆమె గుర్తుచేసుకున్నారు. 'ఇన్నేళ్లుగా నేను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను.

ప్రతిపక్షం లో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలిగా చిత్రీకరించారు. జైలుకు వెళతానని దుష్ప్రచారం చేశారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా గాయపరిచాయి. అయినప్పటికీ, నా జిల్లా ప్రజలు, ముఖ్యంగా నా నియోజకవర్గ ప్రజలు నాపై సంపూర్ణ విశ్వాసం ఉంచి నా వెన్నంటే నిలిచారు. ఎవరెన్ని రకాలు గా మాట్లాడినా వాటిని నమ్మకుండా నాకు మద్దతుగా నిలిచి నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఈ కష్టకాలంలో నాతో పాటు ఉండి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని ఆమె పేర్కొన్నారు. న్యాయవ్యవస్థకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 2025 మే 20 దేశవ్యాపిత కార్మిక సమ్మె నుజయప్రదం చేయండి

**హైదరాబాద్.ఈరోజు తెలంగాణ. మార్చ్ 6** బహుజన, వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ (, ఏఐసిటియు, ఏఐఎఫ్ టి యు బి ఎల్ పి యు, ఐ ఎఫ్ టి యు , బి ఎఫ్ టి యు , టి ఎఫ్ టి యు, టి యు సి ఐ , కె హెచ్ పి ఎస్ , టి బి ఎన్ సి కె యు, టీఎస్ కె పీఎస్ ,అసంఘటీత కార్మిక సంఘాల సమాఖ్య) ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ ,అంజయ్య భవన్, హైదరాబాద్ గారికి తేదీ 20 మే 2025 నాడు జరిగే దేశవ్యాపిత కార్మిక సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఏ.ఐ.సి.టి.యు ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూకార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 యాజమాన్య అనుకూల కోడులుగా మార్చి శ్రమ దోపిడీకి పాల్పడుతూ, దేశ సంపదనంతా కార్పొరేట్, పెట్టుబడిదారులకు కట్టపెట్టుతున్నది . కార్మిక వర్గానికి కనీస కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం, కనీస భద్రత కనుమరుగై పోతున్నది. భారతదేశంలో 99% కార్మిక వర్గం బహుజన శ్రామిక జాతులకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీలు మారో1%అగ్రకులపేదలతో 100% బహూజన శ్రామిక వర్గం వారైతే, 99% ఆధిపత్య కులాలకు చెందిన పిడికెడు మంది



పెట్టుబడిదారలే.నాడు కాంగ్రెస్, నేడు బిజెపి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్నది అంబానీ,ఆదాని ఆధిపత్య కులాలకు స్వదేశీ పెట్టుబడిదారుల తోపాటు, వందల సంఖ్యలో అమెరికన్ సామ్రాజ్యవాద విదేశీ పెట్టుబడిదారులతో కలిసి దేశ సంపదను లూటి చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 90% ఉన్న బహుజన శ్రామిక వర్గ కార్మిక వర్గానికి ప్రస్తుత సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కార్మిక రక్షణ చట్టాలను రూపొందిచపోగా బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను కాలరాస్తూ దేశ సంపద సృష్టికర్తలైన బహుజన కార్మికుల శ్రమను కారు చౌకగా దోపిడి చేస్తున్న ఆధిపత్య వర్గ కార్పోరేట్ పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయల సబ్సిడీల రూపంలో దోచిపెడున్నది.దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమానపనికి సమాన వేతనం రూ 26 వేలు అమలు చేయాలని తీర్పు చెప్పింది. అయినా సరే బిజెపి కేంద్ర ప్రభుత్వం గౌరవ సుప్రీంకోర్టు తీర్పు బుట్టదాఖలు చేసింది.మే 20న వివిధ కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ బహుజన కార్మిక వర్గానికి కనీస వేతనం రూ 30 వేలు అమలు చేయాలని, ఈపిఎఫ్ పెన్షన్ 15 వేలలు అమలు చేయాలని, బహుజన కార్మిక వర్గానికి వ్యతిరేకంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో బహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం విజ్ఞప్తి చేసశారు.. ఈ కార్యక్రమంలోఅఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఏఐసిటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ ,బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులుప్రసాద్ ,కర్ర దానయ్య,,రవి ,సిద్ది రాములు ,ఖలీల్ ప్రసాద్ చంద్రమౌళి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం మండలం కేంద్రనికి కొత్తగా వచ్చిన తాసిల్దార్ జక్కిడి నరేందర్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు




**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.మే 6**ఈరోజు గన్నేరువరం మండలానికి కొత్తగా వచ్చిన తాసిల్దార్ జక్కిడి నరేందర్ నరేందర్ స్థానిక మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సప్పసుధాకర్ మాజీ, డైరెక్టర్లు గొల్లపల్లి రవి, కొట్టే భూమయ్య, బోయిన అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల ప్రభాకర్ సోషల్ మీడియా కన్వీనర్ పాలెపు అజయ్ వివిధ కుల సంఘాల అధ్యక్షులు సీనియర్ నాయకులు బొడ్డు బాలయ్య, బోయిని పోశెట్టి,రామంచ ఈదయ,బూర శ్రీనివాస్, ఘర్షకుర్తి లచ్చయ్య, సమ్మట అనిల్, తెల్ల అంజయ్య,నల్లగోని మల్లయ్య,బొడ్డు శీను, మునిగంటి నాగరాజు, మొండయ్య, దొగ్గాలి నరేష్,కమలాకర్, ఘర్షగుర్తి రామస్వామి, టేకు శీను, మంద రాజు, కుమ్మరి అంజయ్య, కుమ్మరి కిష్టయ్య, కుమ్మరి రవి మడికె శ్రీనివాస్ కోలుపుల, తిరుపతి, వేములవాడ తిరుపతి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డిసిపి. శ్రీబాలాను సైబర్ చట్టం అమలులో ఆమె చేసిన అత్యుత్తమ సేవను గుర్తించిదక్షిణ సూడాన్లోని ఐక్యరాజ్యసమితి మిషన్‌కు ఒక సంవత్సరం నియామకం...



**సైబరాబాద్ మే 6 ఈరోజు తెలంగాణ ప్రతినిధి** సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డిసిపి బి. శ్రీబాలాను సైబర్ చట్ట అమలులో ఆమె చేసిన అత్యుత్తమ సేవను గుర్తించి, దక్షిణ సూడాన్లోని ఐక్యరాజ్యసమితి మిషన్‌కు ఒక సంవత్సరం నియామకం కోసం నియమించారు. ఆమె పదవీకాలంలో, సైబర్ మోసం, ఆర్థిక మోసాలు ఆన్‌లైన్ వేధింపులను లక్ష్యంగా చేసుకుని ఆమె అనేక కీలక కార్యకలాపాలకు నాయకత్వం వహించింది, అదే సమయంలో విద్యార్థులు, నిపుణులు మరియు సాధారణ ప్రజలలో సైబర్ భద్రతను ప్రోత్సహించడానికి ప్రభావవంతమైన డిజిటల్ అక్షరాస్యత ప్రచారాలను కూడా ప్రారంభించింది. ఆమె చురుకైన కార్యక్రమాలు, నాయకత్వం ఆమె జాతీయ గుర్తింపును సంపాదించాయి, ఆమె డిప్యుటేషన్ తెలంగాణ పోలీసులకు దేశానికి గర్వించదగిన క్షణాన్ని సూచిస్తుంది.సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపిఎస్. ఆమె సేవ నాయకత్వం విస్తృతంగా ప్రశంసించబడ్డాయన్నారు.ఈ సమావేశానికి డిసిపి క్రైమ్స్ ఎల్.సి. నాయక్,ఈ ఓ డబ్ల్యు, డీసీపీ కె.ప్రసాద్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ సాయి ఉమెన్, చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిసిపి శ్రీజనా కర్నం, మేడ్చల్ సోట్ డిసిపి శ్రీనివాస్, మాధపూర్ సోట్ డిసిపి షోబాన్ కుమార్, సైబర్ క్రైమ్స్ ఎడిసిపి చంద్రకాంత్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు

## స్వయంభు గా వెలసిన మానసా దేవి ఆలయ సప్తమ వార్షికోత్సవం.



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 6** మండలంలోని కాసింపేట సుప్రసిద్ధ స్వయంభు మానసా దేవి ఆలయ సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తొలి రోజు గోపూజ, గురువందనం, గణపతి పూజ, హెూమములు, మానసా దేవికి 54 కిలోల పసుపుతో హరిద్రాభిషేకం, అపురూప లక్ష్మికి 54 కిలోల కుంకుమభిషేకం నిర్వహించనున్నారు. రెండవ రోజు చండీ హెూమం త్రిశూల స్నానం, మానసవీశ్వరునికి భస్మాభిషేకం, మనసా దేవికి లక్ష పుష్పార్చన, మూడో రోజు శ్రీ చక్ర అర్చన, ఆంజనేయస్వామికి కదలిఫల అర్చన, శ్రీ లక్ష్మీనరసింహ వార్షిక శాంతి కళ్యాణం, పూర్ణాహుతి, పురవీధుల గుండా రథోత్సవం జరుపబడును . ప్రపంచంలో అరుదైన అగ్ని భగవానుడి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా జరుపబడుచున్నది.ఆలయ ప్రధాన అర్చకులు పెంద్యాల అమర్నాథ్ శర్మ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదులను ప్రతిఘటించండి.

## ఇందిరమ్మ ఇల్లు, డబల్ బెడ్ రూమ్ రాజు యువ వికాస్ వికాస్ పథకంలో లోపాల పైన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పిలుపు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**హిమాయత్ నగర్. ఈరోజు తెలంగాణ. మే 6**హైదరాబాద్ : మత విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాదుల దౌర్జన్యాలలో యువతరం ప్రతిఘటించాలని పులి అంబేద్కర్ స్పూర్తితో రాజ్యాంగ రక్షణ ఉద్యమాలు చేపట్టాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం రాజ్ బౌదుర్గ్గాడ్ హాల్ లో దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కే ఏసు రత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ లు తుది శ్వాస వరకు మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారని వారే మన ఆధునిక భారతావని నిర్మాతలని వారు చూపిన మార్గములో నేటితరం మనువాదంపై మహెూద్యమమం



చేపట్టాలన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కొలుస్తూ ఆయన అధ్యయన లోతులను విస్మరిస్తున్నారని చెప్పారు భూమి జాతీయకరణ జరగాలని పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా హక్కు ఉండాలని నాడే ఆయన రాష్ట్రాలు మైనార్టీలు అనే పుస్తకంలో ప్రస్తావించారని చెప్పారు మహిళా సమానత్వం కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చి నాటి ప్రభుత్వం అంగీకరించకపోతే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. నేడు కేంద్ర బీజేపీ సర్కార్ విధానాల వల్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. దేశంలో పౌరులందరికీ హక్కులు కల్పించిన రాజ్యాంగమే కనుమరుగ అయ్యే ప్రమాదం ఉందన్నారు ప్రజాస్వామ్య దేశాన్ని మతరాజ్యంగా మార్చే కుట్రలు చేస్తున్నారని దీంతో అట్టడుగు వర్గాలకు ఈపాటి హక్కులు ఉండవన్నారు భారత రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటిదని దాన్ని రక్షించుకోవడం నేటి తరం కర్తవ్యం కావాలన్నారు. ప్రైవేట్ రంగం 85 శాతానికి పెరిగిందని అందులో రిజర్వేషన్స్ లేకుండా సామాజిక న్యాయం ఎలా సాధమన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం మహా ఉద్యమం జరగాలన్నారు. సమావేశంలో తీర్మానం.మే 20న జరిగే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుకు డి హెచ్ పి ఎస్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ కార్మిక పిలుపులో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకోవడం జరిగింది.
ఆపరేషన్ కాగాను తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది.
జూన్ చివరి వారం లో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండవ మహాసభలు వరంగల్ లో నిర్వహించాలని సమావేశాల్లో నిర్ణయించడం జరిగింది.
మే 12న రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ రాజీవ్ యువ వికాస్ పథకంలో లోపాల పైన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పిలుపు .ఈ సమావేశంలో జాతీయ సమితి సభ్యులు బోయిని అశోక్, పొన్నగంటి లావణ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, ఆఫీస్ బేరర్స్ కే సహదేవ్, ఏ రాజ్ కుమార్, జేరుపోతుల కుమారస్వామి, ఉషశ్రీ, సలిగంటి శ్రీనివాస్ శ్రీనివాస్, బి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

# గోపీ చెరువును సుందరీకరణ చేసేది ఎప్పుడు సారు...?









## పట్టిన గ్రహణం వీడేది ఎప్పుడయ్యా... మినీ ట్యాంక్ బండ్, కట్టకు ఇరువైపులా సిసి కెమెరాలు ఏమయ్యాయి...!

**రంగారెడ్డి జిల్లా మే 6 ఈరోజు తెలంగాణ ప్రతినిధి.**

గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల సుందరీకరణ కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసింది, కానీ అప్పటి కెసిఆర్ పాలనలో మాదాపూర్, నల్లగండ్ల, మియాపూర్, లాంటి చెరువులు మాత్రం కొద్దిపాటిగా కార్పోరేటర్ల శ్రద్ధతో అభివృద్ధి జరిగింది, కొన్ని చెరువులు మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకుండా నోరు తెరుచుకున్నాయి, శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని 106 డివిజన్



గోపీ చెరువును అప్పటి మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, గోపి నగర్ కాలనీ పెద్దల సమక్షంలో గోపీ చెరువును సుందరీకరణ చేసి మినీ ట్యాంక్బండ్ తో పాటు కట్టని వెడల్పు చేసి కట్టకు ఇరువైపులా సీసీ కెమెరాలు హైమాక్స్ లైట్స్, వాకింగ్ చేయడానికి అణువుగా ఉండడానికి ఇరువైపులా పూల మొక్కలు ఏర్పాటు చేస్తామని గోపి నగర్ కాలనీవాసుల సమక్షంలో మాట్లాడిన విషయం విధితమే, 10 సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ రాష్ట్రంలోని శేరిలింగంపల్లి 106 డివిజన్ గోపి చెరువు నేటి వరకు గుర్రపు డెక్క ఆకును కూడా తొలగించడానికి అవకాశం లేకుండా పోయింది, ఇదిలా ఉండగా చెరువు అభివృద్ధి కోసం స్థానిక పాలకులకు లక్షల రూపాయలు మంజూరైన నిధులు ఎవరి పాలయ్యాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి, ఇలాంటి చిన్న ప్రశ్నలే ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రికి తలనొప్పిగా మారి రాష్ట్రమే అప్పుల పాలుగా మారిపోయింది, ఎటు చూసినా ఏ పాలకుడిని చూసినా దొబ్బుకోవడం దోచుకోవడం భూములను కబ్జాలకు గురి చేయడం, గోపి చెరువు ఇప్పటివరకు ఎకరా భూమి వరకు కబ్జా అయినట్టు సాక్షాత్తుగా చెప్పవచ్చు ఈ వ్యవహారాలు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కు తెలిసిన విషయమే, కానీ ఎందుకు చర్యలు చేపట్టడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి, అంతర్గతంగా ఎక్కడే చాకచక్యంగా ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లకుండా గుటకాయ సహా చేశారని తెలుస్తోంది, ఇదే చెరువులో ప్రైవేట్ స్కూల్లో, పాపి రెడ్డి కాలనీ వైపు కొంతమంది చెరువులో మట్టి పోసి ఇల్లు నిర్మించుకున్నారు, అది కూడా జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ అధికారులకు ఎందుకు తెలప లేదన్న ప్రశ్నలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, ఇదిలా ఉండగా విపక్ష పార్టీ నేతలు గోపి చెరువు మినీ ట్యాంక్బండ్ గా మారేంతవరకు వదిలి పెట్టేది లేదని నిధులు ఇక్కడ వెళ్లిపోయాయో తెలపాలని లేని పక్షంలో ముఖ్యమంత్రికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడమే కాకుండా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసి చెరువు ఎందుకు అభివృద్ధి చేయలేదో అక్రమణాలకు ఎవరి హాయంలో జరిగిందో బయట పెట్టాలని విపక్ష పార్టీలు కన్నెత్తి చూస్తున్న కార్పోరేటర్లు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, అభివృద్ధి పేరిట సవతి తల్లి ప్రేమతో ప్రజలను చూస్తున్నారని అలాంటి వాటిని పక్కన పెట్టినప్పుడే 106 డివిజన్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు, ప్రభుత్వ భూములను కబ్జాలకు గురిచేసి ఓట్ల కోసం వాడుకుంటున్నారా...? లేక సొంత ప్రయోజనాలకు నిధులు స్వాహా చేస్తున్నారా అనే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఫిర్యాదు అందజేయనున్నట్లు తెలిసింది

# తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ... పెన్షన్లు కూడా కష్టమే...

## ప్రజల మీద భారం వేయడానికి నాకు ఇష్టం లేదు... సీఎం రేవంత్ రెడ్డి.

**రంగారెడ్డి మే 6 ఈరోజు తెలంగాణ ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆఖరికి రాగం పాడేశారు. తన దగ్గర డబ్బులు లేవని.. తెలంగాణ రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయిపోయిందని బాంబు పేల్చారు,తెలంగాణముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.సమ్మెలు చేసిన... ధర్నాలు చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క రూపాయి ఇచ్చే.. పరిస్థితులు లేవని కుండ బద్దలు కొట్టి చెప్పారు. తాజాగా ఓ పోలీస్ ఈవెంట్లో తెలంగాణముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఈ కామెంట్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఖజానా పూర్తిగా ఖాళీ



అయిపోయిందని.... అప్పు కూడా పుట్టడం లేదని తేల్చి చెప్పారు. తనను కోసిన కూడా ఒక్క రూపాయి పుట్టదని... కావాలంటే తనను కోసుకొని తినండి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. నెలకు 18 వేల కోట్లు వస్తే... పెన్షన్లు అలాగే ఉచిత కరెంటు ఇలా పథకాల కోసం ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు లేదా బోనస్ లు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు.ఒకవేళ ఇవ్వాలంటే తెలంగాణ ప్రజలకు ఇస్తున్న పెన్షన్లు లేదా ఉచిత కరెంటు ఆపేయాలని బాంబు పేల్చారు. మరి మీకు నిజంగానే బోనసులు కావాలంటే.... తెలంగాణ ప్రజలతోనే తేల్చుకోండి అంటూ... ప్రజలు అలాగే ఉద్యోగులకు మధ్య చిక్కు ముడి పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. అప్పుల కోసం వెళ్తే దొంగల్లా తమల్ని చూస్తున్నారని సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ నుంచి అప్పు కోసం ఢిల్లీకి వెళ్తే పారిపోతున్నారని కూడా తెలిపారు. ఇక తెలంగాణముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి.

# ఉత్కంఠ పోరులో ముంబై పై గుజరాత్ విజయం..





ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో గుజరాత్ థ్రిల్లింగ్ విజయ సాధించింది. అయితే, వర్షం కారణంగా ఎంపైర్లు మ్యాచ్ ను 19 ఓవర్లు కుందంచారు. దీంతో గుజరాత్ జట్టు 19వ ఓవర్లో 15 పరుగులు చేయాల్సి ఉండగా.. దీపక్ చాహర్ బైలింగ్ వేశాడు. ఆ ఓవర్లో 15 పరుగులు ఇచ్చిన దీపక్ ఒక వికెట్ తీశాడు. దీంతో గుజరాత్ జట్టు 3 వికెట్లతో విజయం సాధించిందిుజరాత్ బ్యాటర్లలో కెప్టెన్ శుభమన్ గిల్ (46 బంతుల్లో 43), జోస్ బట్లర్ (27 బంతుల్లో 30), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (15 బంతుల్ల్ఓ 28) పరుగులు సాధించారు. ఇక ఆఖర్లో తెవాటియా (11), కొయెట్జీ (12) ధనాధన్ బౌండరీలతో గుజరాత్ ను గెలుపు తీరాలకు చేర్చారు.

: ఈ సీజన్‌లో వరుసగా ఆరు విజయాలతో దూకుడు మీదున్న ముంబై ఇండియన్స్ జోరుకు బ్రేక్ పడింది. అప్రతిహతంగా సాగుతున్న ఆ జట్టు జైత్రయాత్రకు గుజరాత్ టైటాన్స్(జీటీ) కళ్లెం వేసింది. ఈ సీజన్‌లో వరుసగా ఏడో విజయంతో తిరిగి అగ్రస్థానంతో పాటు ప్లేఆఫ్స్ బెర్తునూ ఖాయం చేసుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబైని గుజరాత్ ఓడించి షాకిచ్చింది. మంగళవారం రాత్రి వాంఖడే వేదికగా హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ముంబైపై 3 వికెట్ల తేడాతో(డక్‌వర్త్ లూయిస్) జీటీ ఉత్కంఠ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. ప్రధాన బ్యాటర్ల వైఫల్యంతో నిర్ణీత ఓవర్లలో 155/8కే పరిమితమైంది. విల్ జాక్స్ (35 బంతుల్లో 53, 5 ఫోర్లు, 3 సిక్సలు), సూర్యకుమార్ యాదవ్ (24 బంతుల్లో 35, 5 ఫోర్లు) ఆ జట్టును ఆదుకున్నారు. గుజరాత్ బౌలర్లలో సాయి కిషోర్ (2/34), గెరాల్డ్ కొయెట్జ్ (1/10), అర్షద్ ఖాన్ (1/18), రషీద్ ఖాన్ (1/21), సిరాజ్ (1/29) సమిష్టిగా సత్తాచాటారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ వర్షం అంతరాయం కల్గించే సమయానికి 19 ఓవర్లలో 147/7 స్కోరు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(43), బట్లర్(30) రాణించారు. బుమ్రా (2/19), బౌల్ట్(2/22) ఆకట్టుకున్నారు. వర్షం అంతరాయంతో డకవర్త్ లూయిస్ ప్రకారం గుజరాత్ విజయానికి 6 బంతుల్లో 15 పరుగులు అవసరం కాగా, కొట్జె(12) ఔటైనా..తెవాటియా(11 నాటౌట్), అర్షద్‌ఖాన్(1 నాటౌట్) జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టారు.

స్వల్ప ఛేదనలో టైటాన్స్‌కూ ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న సాయి సుదర్శన్ (5)ను బౌల్ట్ రెండో ఓవర్లోనే ఔట్ చేసి ముంబైకి తొలి బ్రేక్ ఇచ్చాడు. ఐపీఎల్‌లో ఈ తమిళనాడు కుర్రాడు సింగిల్ డిజిట్‌కు వెనుదిరగడం ఇది మూడోసారి మాత్రమే. బుమ్రా, బౌల్ట్ కట్టుదిట్టంగా బంతులేయడంతో టైటాన్స్‌కు పరుగుల రాకే గగనమైంది. పవర్ ప్లేలో గుజరాత్ చేసిన స్కోరు 29/1 మాత్రమే. కానీ 8వ ఓవర్ వేసిన హార్దిక్.. 11 బంతులు (3 వైడ్స్, 2 నోబాల్స్) విసిరి 18 పరుగులు సమర్పించుకోవడంతో టైటాన్స్ మళ్లీ రేసులోకి వచ్చింది. అశ్వని ఓవర్లో గిల్ ఇచ్చిన క్యాచ్‌ను తిలక్ జారవిడిచినా.. మరుసటి బంతికే బ్యాట్ ఎడ్జ్‌కు తాకి రికెల్టన్ చేతిలో పడటంతో అతడు నిష్క్రమించాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రూథర్‌ఫర్డ్.. ముంబై బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. జాక్స్ ఓవర్లో 4, 4, 6తో సమీకరణాలు మారిపోయాయి. టైటాన్స్ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే బెదిరించిన వర్షం.. 14వ ఓవర్లో జోరందుకుంది. కానీ అప్పటికే డీఎల్ఎస్ కంటే 8 రన్స్ అధికంగా ఉన్న గుజరాత్‌ను రూథర్‌ఫర్డ్ ఆదుకున్నాడు. అయితే వర్షం అంతరాయం తర్వాత గుజరాత్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. బుమ్రా బౌలింగ్‌లో గిల్ క్లీన్‌బౌల్డ్ కాగా, రూథర్‌ఫర్డ్‌ను బౌల్ట్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో రెండు పరుగుల తేడాతో వీరిద్దరు పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన షారుఖ్‌ఖాన్(5), రషీద్‌ఖాన్(2) వెంటవెంటనే ఔట్ కావడంతో సమీకరణం కాస్తా 12 బంతుల్లో 24 పరుగులకు మారింది. ఈ తరుణంలో మరోమారు భారీ వర్షంతో మ్యాచ్‌కు అంతరాయం కల్గింది.

ఆ ఇద్దరి దూకుడుతో..

గత మ్యాచ్‌లలో ముంబైకి మెరుపు ఆరంభాలను అందించిన ముంబై ఓపెనర్లు రికెల్టన్ (2), రోహిత్ (7) ఆదిలోనే పెవిలియన్‌కు చేరడంతో ఆ జట్టుకు మొదట్లోనే షాకులు తాకాయి. సిరాజ్ రెండో బంతికే రికెల్టన్ ఇచ్చిన క్యాచ్‌ను కవర్స్‌లో సుదర్శన్ అందుకోగా లెఫ్టార్స్ పేసర్లను ఆడటంలో తంటాలుపడే రోహిత్.. మరోసారి అదే బలహీనతను చాటుతూ అర్షద్ నాలుగో ఓవర్లో మిడాఫ్ వద్ద ప్రసిద్ధ్ చేతికి చిక్కాడు. ఎదుర్కున్న రెండో బంతికే సుదర్శన్ క్యాచ్ మిస్ చేయడంతో బతికిపోయిన జాక్స్‌కు సూర్య జతకలవడంతో ముంబై స్కోరువేగం పుంజుకుంది. సిరాజ్ మూడో ఓవర్లో జాక్స్ 6,4 కొట్టగా.. ప్రసిద్ధ్ 5వ ఓవర్లో సూర్య మూడు బౌండరీలు రాబట్టాడు. అర్షద్ ఆరో ఓవర్లో జాక్స్ కూడా మూడు ఫోర్లు బాదాడు. ఈ ద్వయం దూకుడుతో పది ఓవర్లకు ముంబై 89/2తో పటిష్టంగానే నిలిచింది. సాయి కిషోర్ 11వ ఓవర్లో లాంగాఫ్ మీదుగా సిక్స్ కొట్టిన జాక్స్ అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. కానీ ఇదే ఓవర్లో సూర్య.. భారీ షాట్ ఆడబోయి లాంగాఫ్‌లో షారుక్‌కు క్యాచ్ ఇవ్వడంతో 71 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సూర్య నిష్క్రమణతో ముంబై ఇన్నింగ్స్ పేకమేడను తలపించింది. రషీద్.. జాక్స్‌ను బోల్తా కొట్టించగా మరుసటి ఓవర్లో సాయి.. హార్దిక్‌ను ఔట్ చేయడంతో ముంబై ఐదో వికెట్ కోల్పోయింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన కొయెట్జ్.. తిలక్ (7)ను పెవిలియన్‌కు పంపాడు. నమన్ (7) సైతం నిరాశపరచగా ఆఖర్లో కార్బిన్ బాష్ (27) మెరుపులతో ముంబై పోరాడగలిగే స్కోరును సాధించింది.

సంక్షిప్త స్కోర్లు

ముంబై: 20 ఓవర్లలో 155/8 (జాక్స్ 53, సూర్య 35, సాయి కిషోర్ 2/34, కొయెట్జ్ 1/10)బీ గుజరాత్: 19 ఓవర్లలో 147/7(గిల్ 43, బట్లర్ 30, బుమ్రా 2/19, బౌల్ట్ 2/22)








## ఎడిటోరియల్

# ట్రంప్ దెబ్బకు ఫలితాలు తారుమారు

ట్రంప్ దురుసు వ్యాఖ్యల ప్రభావం అమెరికాపై మాత్రమే కాదు, ఇతర దేశాల మీద కూడా కనబడుతోంది. తాజాగా జరిగిన కెనడా, ఆస్ట్రేలియా ఎన్నికలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కెనడా పార్లమెంటు ఎన్నికల్లో లిబరల్ పార్టీ తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ఎవరూ కలలో కూడా ఊహించలేదు. ఎందుకంటే, ఇటీవలే పదవినుంచి దిగిపోయిన జస్టిన్ ట్రూడో ఆ పార్టీకి చేసిన నష్టం అంతాఇంతా కాదు. కోరి ఇండియాతో కయ్యానికి కాలు దువ్వి, సిక్కు ఉగ్రవాదులకు వత్తాసు పలుకుతూ స్వజాతీయులైన కెనడియన్లలో కావలసినంత అప్రదిష్టను మూటగట్టుకున్నారు. జనవరి తొలివారంలో ఆయన రాజీనామా చేసేనాటికి విపక్ష కన్జర్వేటివ్ పార్టీకంటే అధికార లిబరల్ పార్టీ 20 పాయింట్లు వెనకబడి ఉంది.జనవరి మూడో వారంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశాక, కెనడాలో వెంటవెంటనే మార్పు లు చోటుచేసుకున్నాయి. ఇరుగుపొరుగు దేశాలతో స్నేహభావంతో మెలగాలనే ఇంగితం లేని అగ్రరాజ్యాధినేత కెనడా, మెక్సికో వంటి దేశాలతో తెగతెంపులు చేసుకునేందుకే ప్రయత్నించారు. అది చాలదన్నట్లు కెనడియన్ల మనోభావాలు దెబ్బతినేలా వాచాలత్వం ప్రదర్శించారు. కెనడాపై అధిక సుంకాలు విధించడమే కాదు. అమెరికాలో కెనడా 51వ రాష్ట్రం అవుతుందంటూ పదేపదే ఆయన చేసిన వ్యాఖ్యలు కెనడియన్లలో జాతీయ భావాన్ని రెచ్చగొట్టాయి.తమ ఉనికినే ప్రశ్నించేలా ట్రంప్ మహాశయుడు చేస్తున్న వ్యాఖ్యలు వారిని ఒక్కతాటిపై నిలిచేలా చేశాయి. అదే సమయంలో లిబరల్ పార్టీ పగ్గాలు చేపట్టిన మార్క్ కార్నీ ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకోవడంలో నూటికి నూరు శాతం విజయం సాధించారు.ట్రంప్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం ద్వారా, ఎన్నికల సభలలో ట్రంప్ వ్యాఖ్యలను ఎండగట్టడం ద్వారా మెజారిటీ ఓటర్ల మనసు గెలుచుకున్నారు. మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడం ద్వారా తన అధీనంలోకి తెచ్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారంటూ ఆయన చేసిన ఎన్నికల ప్రసంగాలు ఓటర్లలో ఆలోచన రేకెత్తించాయి. ఇదే పని కన్జర్వేటివ్ నేతలు చేయలేకపోయారు. ఫలితంగా మెజారిటీకి కేవలం మూడు సీట్లు తక్కువగా 169 సీట్లు గెలుచుకుని లిబరల్ పార్టీ తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంది. మూడు నెలల ముందు కార్నీ కేవలం మాజీ సెంట్రల్ బ్యాంకర్ మాత్రమే. రాజకీయాలలో ఎలాంటి అనుభవం లేని ఆయన మూడు నెలలు తిరిగేసరికి ప్రధాని కాబోతున్నారంటే అందుకు పరోక్షంగా డొనాల్డ్ ట్రంప్ కారణమని చెప్పక తప్పదు. విచిత్రంగా కెనడా ఎన్నికల తర్వాత ఐదు రోజులకు జరిగిన ఆస్ట్రేలియా ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి పునరావృతమైంది. ట్రంప్ సుంకాల విధానమే ఆస్ట్రేలియా లోనూ అధికార లిబరల్ పార్టీకి మరొకసారి అందలం కట్టబెట్టేందుకు పరోక్షంగా కారణమైంది. కెనడాపై ట్రంప్ పది శాతం సుంకాలు విధించారు.అమెరికా వైఖరిని అప్పట్లోనే ప్రధాని అల్బనీస్ తీవ్రంగా ఖండించారు. కాగా, ట్రంప్ బాటలో నడుస్తానని, ప్రభుత్వ వ్యయంలో కోత విధించి, ఉద్యోగాల సంఖ్య కుదిస్తానని ప్రకటించిన విపక్ష లిబరల్ నేషనల్ పార్టీ అగ్రనేత పీటర్ క్రెయిగ్ డటన్ ఎన్నికల్లో బొక్కబోర్లా పడగా, ఎవరినీ అనుసరించబోమనీ, విలువలకు అనుగుణంగానే పాలన కొనసాగిస్తానని నమ్మబలికిన ప్రస్తుత ప్రధాని అల్బనీస్ మరోసారి లిబరల్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. గత రెండు దశాబ్దాలలో ఆస్ట్రేలియాలో రెండోసారి ఎన్నికల్లో గెలిచిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. వాస్తవానికి ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందువరకూ ఆస్ట్రేలియాలో ఈసారి విపక్ష కన్జర్వేటివ్ పార్టీదే విజయమని అందరూ ఊహించారు. కానీ కెనడాలో మాదిరిగానే ఇక్కడ కూడా ఈ మూడు నెలల్లోనే పరిస్థితులు మారి, అధికార పార్టీవైపు జనం మొగ్గు చూపడం విచిత్రం. దేశాల్లోనూ విపక్ష నేతలు ట్రంప్ విధానాలకు వత్తాసు పలికి, పరాజయాన్ని మూటగట్టుకోగా, ట్రంప్ విధానాలను ఎండగట్టడం ద్వారా అధికార పార్టీలు లాభపడ్డాయని చెప్పవచ్చు. ఇరు దేశాల్లోనూ ట్రంప్ సుంకాల బెదిరింపుల పట్ల యువ ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత కనిపించడం మరో ముఖ్యమైన విషయం. ప్రపంచ దేశాలలో అమెరికా పట్ల పెరుగుతున్న వ్యతిరేకతకు తాజాగా జరిగిన కెనడా, ఆస్ట్రేలియా ఎన్నికలే ఉదాహరణ. భవిష్యత్తులోనూ ఇలాంటి ఫలితాలే మరిన్ని దేశాలలోనూ ద్యోతకమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ సహా ఇతర ఆసియా దేశాలను కలుపుకుని అమెరికాకు దీటుగా వాణిజ్య బంధాన్ని బలోపేతం చేసుకునే ప్రయత్నాలను చైనా మొదలుపెట్టడం గమనార్హం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడనే నానుడి అమెరికా విషయంలో నిజమవుతోందిశ్రా% అదే విచిత్రం!

# నేపాల్‌లో రాచరిక పాలన అసంభవమే



ప్రస్తుతం నేపాల్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అసంతృప్తితో రాచరిక పాలనకు అనుకూల డిమాండ్ పుంజుకోవడం, రాజకీయ అస్థిరత, సామాజిక, ఆర్థిక సవాళ్లు, ప్రాంతీయ అసమానతల నేపథ్యంలో సంక్లిష్టమైన అంశమే. నేపాల్ దేశంలో పరిస్థితులు, భారతదేశం, చైనాతో దాని భౌగోళిక, రాజకీయ సంబంధాలు, భారతదేశంలో నేపాలీ మాట్లాడే జనాభాతో సంబంధాలు, దేశ భవిష్యత్ పథంలో సంభవాలు వంటి ముఖ్యఅంశాలను ఈ వ్యాసం లో ప్రస్తావిస్తున్నాం. ప్రజాస్వామ్య అస్థిరత మధ్య రాచరికం కోసం డిమాండ్ దాదాపు 240 ఏళ్లపాటు నేపాల్‌లో రాచరిక పాలన సాగింది. 2008లో రాచరిక పాలన రద్దు చేసినప్పటి నుంచి, ఆ దేశం స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థను స్థాపించుకోవడానికి చాలా కష్టపడుతోంది. ఫెడరల్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ 17 సంవత్సరాలలో 13 ప్రభుత్వాలను చూసింది. ఏ ప్రభుత్వం కూడా పూర్తి పదవీకాలం సాగలేదు.ఇది రాజకీయ అస్తవ్యస్త పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. రాజకీయ అనుకూల ఉద్యమానికి దోహదం చేస్తున్న పలు అంశాలలో రాజకీయ అస్థిరత, అవినీతి, తరచు ప్రభుత్వాలు మారడం, హంగ్ పార్లమెంట్, తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణల కారణంగా ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల నమ్మకం సడలిపోయింది. ఉదాహరణకు 2022లో హంగ్ పార్లమెంటు ఏర్పడింది. ఫలితంగా నేపాల్‌లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్, నేపాల్ కాంగ్రెస్ వంటి పార్టీల నేతృత్వం లో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు సుస్థిరమైన పాలన అందించలేకపోయాయి.ఆర్థికపరమైన సవాళ్లు అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన ధరలు, నిరుద్యోగం, ఆర్థిక సంరక్షణ, విద్య వంటి రంగాలలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించకపోవడం, ప్రజలలో తీవ్ర అసంతృప్తిని నిరాశా, నిస్పృహలను పెంచాయి. నిరసనలు పెరిగాయి. రాజేంద్రకున్వర్ వంటి చాలా మంది నేపాలీలు రాచరికానికి మద్దతు ఇవ్వడానికి పలు కారణాలను చూపుతున్నారు. ఒకనాటి రాచరిక వ్యవస్థతను స్థిరత్వానికి చిహ్నంగా చూస్తారు. హిందూ గుర్తింపు, జాతీయవాదం ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా నేపాల్ గుర్తింపు పొందింది. చరిత్రాత్మకంగా సాగిన రాచరిక పాలనతో ఈ గుర్తింపు వచ్చింది. రాజులను విష్ణువు అవతారాలుగా భావించేవారు. 2008లో నేపాల్ లౌకిక గణతంత్ర రాజ్యంగా మారడంతో క్రైస్తవ మత మార్పుడులు పెరిగాయి. 2001 నాటికి 0.45 శాతంగా ఉన్న మతమార్పిడులు 2021 నాటికి 1.76 శాతానికి పెరిగాయి. దీనికి తోడు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ (ఆర్‌పిపి) వంటి రైట్‌వింగ్ పార్టీలు హిందూ జాతీయవాద భావాలను మరింత రేకెత్తిస్తున్నాయి. రాచరిక అనుకూల నిరసనలు 2025 మార్చి నుంచి మాజీ మావోయిస్ట్ గెరిల్లా దుర్గా ప్రసాయి వంటివారు ఆర్‌పిపి వంటి పార్టీల నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసనలు సాగాయి. మాజీ రాజు జ్ఞానేంద్ర షాను తిరిగి రాజుగా ప్రతిష్టించి, నేపాల్‌ను హిందూ రాష్ట్రంగా పునరుద్ధరించాలని డిమాండ్ వచ్చింది.ఖట్మండూలో పది వేల నుంచి 15 వేల మంది మద్దతుదారులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. 2025 మార్చి 28 ఈహింసాకాండకు ఇద్దరు బలయ్యారు. రాష్ట్రీయ ప్రజాస్వామ్య పార్టీ 2022లో 275 మంది ఉన్న జాతీయ సభలో కేవలం 14 సీట్లు పొందింది. 5.5 శాతం ఓట్లు సాధించింది. అయినా ప్రజలలో రేకెత్తిన అసంతృప్తిని ఉపయోగించుకుని కేవలం రాచరికంతో కూడిన రాజ్యాంగమే దేశాన్ని సుస్థిరంగా ఏకంగా ఉంచగలదని వాదిస్తోంది. అయితే 95% ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేపాల్ కాంగ్రెస్, యుఎంఎల్, మావోయిస్ట్ సెంటర్ వంటి ప్రధాన పార్టీలు ఆ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా రాచరికానికి మద్దతు నామమాత్రంగా మారింది. నేపాల్ భారతదేశం అనుబంధం, నేపాల్ భారతదేశం మధ్య లోతైన చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు నెలకొన్నాయి.

దీనిని తరచు %-% రోటీ- బేటీ (ఆహారం, వివాహం) అనుబంధంగా వర్ణిస్తారు. ఉభయదేశాల మధ్య 1,850 కిలోమీటర్ల పొడవైన బహిరంగ సరిహద్దు ఉంది. 1950లో భారత నేపాల్ మధ్య శాంతి, స్నేహ ఒప్పందంతో ఈ అనుబంధం మరింత బలోపేతం అయింది. నేపాల్ హిందూ గుర్తింపు భారత దేశంతో ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ, (బిజెపి) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వంటి హిందూ జాతీయవాద సమూహాలతో ప్రతిధ్వనిస్తున్నది. బిజెపి నాయకుడు, ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు చెందిన ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌నాథ్ పీఠంతో షా రాజవంశం అనుబంధం కారణంగా నేపాల్‌లో రాచరిక అనుకూల ఉద్యమానికి భారతదేశం మద్దతు ఇస్తోందనే ఊహాగానాలకు ఆజ్యంపోసింది. భారతదేశం మాత్రం అధికారికంగా నేపాల్ ప్రజాతంత్ర గణతంత్ర రాజ్యానికే మద్దతు ఇస్తున్నది.రాజకీయ సున్నితత్వం నేపాల్ రాచరిక అనుకూల ఉద్యమం భారతదేశంలో ఆందోళనలను రేకెత్తించింది. ముఖ్యంగా ఆదిత్యనాథ్ రాజవంశవాదులకు మద్దతు ఇస్తున్నారని ప్రధాని కెపి శర్మ ఓలి ఆరోపణ తర్వాత ఇది మరీ హెచ్చింది. భారతదేశంలోని గౌహతిలో 2025 ఏప్రిల్ 1న ఒక రాజవంశ నాయకుడిని అరెస్ట్ చేశారు. అతడిని అప్పగింత సమస్య నివారించాలని కోరడంతో సరిహద్దు ఉద్రిక్తతలను పెంచింది. మరో పక్క చైనా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నేపాల్‌లో స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తూ భారతదేశం ఆచీతూచీ వ్యవహరిస్తోంది. చైనా ప్రభావం- నేపాల్ లో చైనా ప్రభావం పెరుగుతుండడం భారతదేశానికి వ్యూహాత్మక ప్రతిఘటనగా నిలుస్తోంది. ఇది భౌగోళిక రాజకీయ శత్రుత్వం, నేపాల్ ఆర్థిక అవసరాల నేపథ్యంలో రూపొందింది. చైనా నేపాల్‌లో బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్(బిఆర్ఐ) కింద పలు ప్రాజెక్టులకు పెట్టుబడులు పెట్టింది. రైల్వేలు, జలవిద్యుత్ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చింది. ఉదాహరణకు భారతదేశం అభ్యంతరాలు వ్యక్తం చేసినా, 2024లో బిఆర్ఐ కింద రైల్వే ప్రాజెక్టును నేపాల్ ఆమోదించింది.చైనా నేపాల్‌లో స్కాలర్ షిప్‌లనూ అందిస్తోంది. అలాగే నేపాల్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తూ ప్రజల మధ్య సంబంధాలనూ పెంపొందిస్తోంది. చరిత్రాత్మకంగా నేపాల్ రాజులు ముఖ్యంగా మహేంద్ర, బీరేంద్ర, జ్ఞానేంద్రలు భారతదేశం ఆధిపత్యాన్ని బ్యాలెన్స్ చేసేందుకు చైనా వైపు మొగ్గు చూపారు. నేడు చైనా నేపాల్‌లో కమ్యూనిస్ట్ పార్టీలకు, ముఖ్యంగా తన పట్టును నిలుపుకునేందుకు ఓలికి చెందిన యుఎంఎల్ పార్టీకి మద్దతు ఇస్తోంది. రాచరికం తిరిగి రావడాన్ని చైనా వ్యతిరేకిస్తోందని సోషల్ మీడియా ఎక్స్‌లోనూ ప్రచారం సాగిస్తోంది. గుర్తింపు %-% రాజకీయాలు భారతదేశంలో నేపాలీ మాట్లాడే జనాభాను తరచుగా భారతీయ గూరా□లు అని పిలుస్తారు. వారి సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, అసోంలోనూ పెద్ద సంఖ్యలో ఉన్నారు. నేపాల్‌తో సాంస్కృతిక, రాజకీయ సంబంధాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. భారతీయ గూరా□లు నేపాలీ పౌరుల నుంచి తమను తాము వేరుగా చూసుకుంటారు.

వలసదారులు అనే భావనను ఎదుర్కొనేందుకు భారతీయ మూలాలు గుర్తుచేస్తారు. ప్రత్యేక రాష్ట్రం కోరుతూ డార్జిలింగ్‌లో జరుగుతున్న గూరా□లాండ్ ఉద్యమం వారి ప్రత్యేక గుర్తింపును ప్రతిబింబిస్తుంది. అయితే, నేపాల్ హిందూ, రాచరిక సంప్రదాయాలనుంచి ప్రేరణ పొందింది.నేపాల్‌లో రాచరిక అనుకూల ఉద్యమం కొంది మంది భారతీయు గూరా□లతో డార్జిలింగ్‌లో ప్రతిధ్వనిస్తుంది. అక్కడ హిందూ జాతీయవాద భావాలు నేపాల్‌ను హిందూ రాజ్యంగా పునరుద్ధరించాలనే విధంగా ఉన్నాయి. అయితే భారతీయ గూరా□లు మాత్రం ఈ వాదనకు మద్దతు ఇస్తున్న దాఖలాలు లేవు. చాలా మంది నేపాలీలు ముఖ్యంగా పాతతరాలు రాచరికాన్ని స్థిరత్వం, అందించే, హిందూ సంప్రదాయాలను సమర్థించే ఏకీకృత శక్తిగా భావిస్తాయి. కాగా, జ్ఞానేంద్ర షా జాతీయ గౌరవాన్ని పునరుద్ధరించగలడని నమ్ముతూ, తీర్ బహదూర్ భండారీ వంటి నిరసనకారులు ఆయనకు మద్దతు ఇస్తున్నారు. ప్రజాస్వామ్యంపట్ల భ్రమలు యువ నేపాలీలకు రాచరికంతో అనుబంధం తక్కువే అయినా, అవినీతి, ఆర్థిక ఇబ్బందులతో నిరాశ చెందుతున్నారు. వారు రాచరిక పునరుజ్జీవనానికి మద్దతు ఇచ్చే అవకాశం తక్కువ. సంస్కరణలు లేదా అచారబద్ధమైన రాచరికాన్ని ఇష్టపడే అవకాశం ఉంది. క్రైస్తవ మతమార్పిడులు, లౌకిక విధానాలు పెచ్చు పెరగడంతో హిందూ పునరుజ్జీవనను భావనను రేకెత్తించింది. రాజూ తిరిగి రండి, దేశాన్ని రక్షించండి వంటి నినాదాలలో మాత్రం హిందూ మతాన్ని రాష్ట్రమతంగా తిరిగి పొందాలనే డిమాండ్లతో స్పష్టమవుతోంది. జ్ఞానేంద్ర సందేహాలు 2005, -2006లో సాగిన జ్ఞానేంద్ర నిరంకుశపాలన, ఆయన కొడుకు పరాస్ వివాదాస్పద తీరు వల్ల వారిపట్ల ఆకర్షణ తగ్గింది. చాలామంది నేపాలీలు రాచరిక వ్యవస్థను సమర్థించినా, మాజీ రాజు పట్ల జాగ్రత్తగా ఉంటారు. నేపాల్ భవిష్యత్‌ను అంచనా వేయడం అంటే, రాచరిక అనుకూల ఉద్యమం, బలపడిన గణతంత్ర వ్యవస్థ, భౌగోళిక రాజకీయ గతులను తూకం వేయడం. నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వాలు అవినీతి, ఆర్థిక ఇబ్బందులవల్ల సమస్యలను పరిష్కరించలేకపోతున్నాయి.అయినా 95% మంది ఓటర్లు మద్దతు గల పార్టీలు రాచరికంపై ప్రధాన పార్టీలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. రాజ్యాంగ సవరణ లేకుండా రాచరిక ఉద్ధరణ అసంభవం. అందుకు పార్లమెంటులో మూడింట రెండువంతుల మెజారిటీ కావాలి.అదీ అసాధ్యమే. ఆర్‌పిపి నాయకులతో సహా కొద్దిమంది రాచరికవాదులు, జపాన్, బ్రిటన్‌లో రాచరిక రాజ్యాంగం ఏకీకృత శక్తిగా వాదిస్తారు. ప్రజలలో భ్రమలు పెరిగితే, ఇది ప్రజాదరణ పొందవచ్చు. కానీ, దీనికి కమ్యూనిస్ట్, లౌకికశక్తులనుంచి ప్రతిఘటన ఎదురవుతుంది. భౌగోళిక రాజకీయ సమతుల్య చట్టం నేపాల్ భారతదేశం, చైనా మధ్య తన స్థానాన్ని తటస్థంగా కొనసాగిస్తుంది. భారతీయ ఆర్థికపరపతి, సాంస్కృతిక సంబంధాలు దానిని ఒక అంచున నిలుస్తాయి. చైనా బిఆర్ఐ పెట్టుబడులు, కమ్యూనిస్ట్ పార్టీలకు మద్దతుగా నిలుస్తాయి.

# ముందడుగు వేయని 'స్టార్టప్'

భారతదేశంలో అధిక శాతం మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలి అని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిది అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగం లో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం ఉండదు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థలలో భారతదేశం అగ్రగామిగా ఉండేది. ప్రతి సంవత్సరం వేలాది కొత్త ఆలోచనలతో, వెంచర్లు, ప్రణాళికలు ఉద్భవిస్తున్నాయి. స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ చొరవతో ప్రోత్సహించబడిన సహాయక వాతావరణం ఉన్నప్పటికీ, అద్భుతమైన సంఖ్యలో స్టార్టప్‌లు ఒకటి రెండు సంవత్సరాలకు మించి మనుగడ సాగించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి.దాదాపు 80% %-% 90% భారతీయ స్టార్టప్‌లు మొదటి ఐదు సంవత్సరాలలోపు మూసివేయబడుతున్నాయని. 8 శాతం మాత్రమే దశాబ్దం దాటి మనుగడ సాగిస్తున్నాయి అని పరిశ్రమ డేటా వెల్లడిస్తుంది. ఈ వైఫల్యాల మూల కారణాలపై ఇటీవల లోతైన పరిశోధన క్లిష్టమైన సర్వే, నిజ నిర్ధారణ కమిటీలు, నిర్లక్ష్యం చేయబడిన ప్రాథమికాలను వెల్లడిస్తుంది. ఉత్పత్తి మార్కెట్ ఫిట్ లేకపోవడం, అనేక స్టార్టప్‌లు తమ సమర్పణలను నిజమైన మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమవుతాయి. వినూత్న ఆలోచనలు తరచుగా తమ సమయానికి చాలా ముందుండటం లేదా లక్ష్య జనాభాకు అసంబద్ధంగా ఉండటం ద్వారా మార్క్‌ను కోల్పోతాయి. పేలవమైన ఆర్థిక ప్రణాళిక, అసమర్థమైన నగదు ప్రవాహ నిర్వహణ, ప్రారంభ దశ ఆదాయ అంచనాలలో అతిగా చూపించడం, ఆశావాదం స్థిరమైన కార్యకలాపాలకు దారితీస్తాయి.అసమర్థ నాయకత్వం, కోర్ టీంలో సఖ్యత లేకపోవడం, ఆలోచనల్లో సారూప్యత లేకపోవడం, బృంద సంఘర్షణలు, వ్యవస్థాపకులు తరచుగా నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. స్టార్టప్ ప్రధాన భాగాన్ని బలహీనపరుస్తున్నారు. తగినంత నిధులు లేకపోవడం లేదా తప్పుదారి పట్టించడం, స్టార్టప్‌లు తగినంత మూలధనాన్ని సేకరించడం లేదా నిధులను దుర్వినియోగం చేయడం వలన అకాల స్కేలింగ్ లేదా కార్యాచరణ విచ్ఛిన్నం సంభవిస్తాయి. బలహీనమైన మార్కెటింగ్, కస్టమర్ సముపార్జన వ్యూహా లు, బలమైన బ్రాండింగ్, లక్షిత ప్రచారం లేకుండా అనేక స్టార్టప్‌లు పోటీ మార్కెట్లలో పట్టు సాధించడంలో విఫలమవుతాయి.నియంత్రణ, సమ్మతి సవాళ్లు, నిపుణుల మార్గదర్శకత్వం లేకుండా భారతదేశం సంక్లిష్టమైన చట్టపరమైన దృశ్యాన్ని నావిగేట్ చేయడం తరచుగా వైఫల్యాలకు దారితీస్తుంది. సాంకేతికత ఉత్పత్తి, అభివృద్ధి సమస్యలు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, పేలవమైన స్కేబిలిటీ తరచుగా ఉత్పత్తి విశ్వసనీయతను అలాగే వినియోగదారు సంతృప్తిని దెబ్బతీస్తాయి. సరికాని స్కేలింగ్ వ్యూహాలు, స్థిరమైన కార్యాచరణ పునాది లేకుండా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా స్కేలింగ్ చేయడం వల్ల అవకాశాలు లేదా ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. కస్టమర్ ఫీడ్ బ్యాక్‌ను నిర్లక్ష్యం చేయడం, వినియోగదారు ఇన్‌పుట్‌ను విస్మరించడం, ఫీడ్ బ్యాక్ ఆధారంగా పునరావృతం చేయడంలో విఫలమవడం నిష్క్రమణ, గందరగోళానికి దారితీస్తుంది. తీవ్రమైన మార్కెట్ పోటీ, తమను తాము వేరు చేసుకోలేని స్టార్టప్‌లు బాగా నిధులు సమకూర్చుకున్న లేదా మరింత వినూత్నమైన పోటీదారులకు నష్టపోతాయి. పేలవమైన నియామకం, బృంద నిర్మాణం, బలహీనమైన టీం డైనమిక్స్, అస్పష్టమైన పాత్రలు తక్కువ ధైర్యం, అసమర్థతకు దారితీస్తాయి. మార్కెట్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేయడం, సమగ్ర పరిశోధన లేకుండా అతిగా సంతృప్త లేదా తక్కువ డిమాండ్ ఉన్న మార్కెట్లలోకి ప్రవేశించడం వల్ల పనితీరు తగ్గడం వలన నిష్క్రమణ జరుగుతుంది.భారతదేశం ఫ్లిప్‌కార్ట్, జొమాటో, పెటిఎం వంటి యునికార్న్‌ల విజయగాథలు ఉన్నప్పటికీ అధిక వైఫల్య రేటు వాస్తవిక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అమలు, నిరంతర మార్కెట్ తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులకు సందేశం స్పష్టంగా ఉంది. ఆవిష్కరణ మార్కెట్ వాస్తవాలపై ఆధారపడి ఉండాలి. బలమైన నాయకత్వం ద్వారా మద్దతు ఇవ్వాలి.

# అప్పారెల్ పార్కు.. ఆమె మార్కు






ఒక సంస్థ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఎనిమిది గంటల పనిదినాన్ని, స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చింది. ఆమె ఆ సంస్థ ఉత్పత్తులకు నాణ్యతను జోడించింది. అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది. మహిళా సిబ్బందే మానవ వనరులుగా.. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో..

ఒక సంస్థ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఎనిమిది గంటల పనిదినాన్ని, స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చింది. ఆమె ఆ సంస్థ ఉత్పత్తులకు నాణ్యతను జోడించింది. అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది. మహిళా సిబ్బందే మానవ వనరులుగా.. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో.. గోకుల్‌దాస్ గ్రూప్‌కు చెందిన గ్రీన్ నీడిల్ యూనిట్ గెలుపు కథ ఇది. వేయిమంది మగువల సమష్టి విజయగాథ ఇది. అంత శ్రమలోనూ మోహాల మీద చిరునవ్వు. ఎంత ఒత్తిడినైనా భరించగలిగే మనోబలం. ఒకరా ఇద్దరా.. వేయిమంది. కారా?నా వాళ్లకు జీతం మాత్రమే ఇస్తున్నది. వాళ్లు మాత్రం శ్రమతత్వంతో కారా?నాకు జీవితం ఇచ్చారు. అనతికాలంలోనే.. అమెరికా విపణి వరకూ తీసుకెళ్లారు. నూలుదారాలతో సుతిమెత్తని లోదుస్తులు తయారుచేస్తున్న ఆ జీవితాల వెనుక.. గతంలో కష్టాలు ఉండేవి. రెక్కలు ముక్కలు చేసి బీడీలు చుట్టినా కడుపు నిండని దైన్యం. నిత్యం పొగాకు మధ్యే గడపడం వల్ల రోగాల భారం. పొగచూరిన ఆ బతుకులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ చొరవతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రూ. 170 కోట్లతో ఏర్పాటు చేసిన అప్పారెల్ పార్కులో.. గార్మెంట్ పరిశ్రమలు పెట్టుబడులు పెట్టాయి. గోకుల్‌దాస్ కంపెనీకి చెందిన గ్రీన్ నీడిల్ యూనిట్ సుమారు వెయ్యి మంది మహిళలకు ఉపాధి కల్పించింది. ఎనిమిది గంటల పనిదినంతో వాళ్లంతా నెలనెలా రూ. 7,500 వేతనం పొందుతున్నారు. అలా జిల్లాలోని 13 మండలాల మహిళలకు చేతినిండా పని దొరుకుతున్నది. ఇక్కడి మహిళలు తయారు చేసిన లోదుస్తులను గ్రీన్ నీడిల్ సంస్థ వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నది. తాజాగా, అమెరికాకు పంపారు కూడా! ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ మహిళల నైపుణ్యాన్ని అభినందించారు. ఆరోగ్యవంతమైన పనివాతావరణం, సకల సదుపాయాలు, ఉద్యోగ భద్రత, స్థిరమైన ఆదాయం, నలుగురిలో గౌరవం, రవాణా సౌకర్యం.. ఇంతకుమించి ఎవరైనా ఏం కోరుకుంటారు? టెక్స్‌ఫోర్ట్ ఇండియా అనే సంస్థ కూడా అప్పారెల్ పార్క్ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించనుంది. భవన నిర్మాణ పనులు తుది దశకు వచ్చాయి. రానున్న కొద్ది నెలల్లో మరో రెండువేల మంది మహిళలు ఆర్థిక సాధికారత సాధించనున్నారు.


### మారిన జీవితాలు

'ఇంటర్ వరకు చదువుకున్నా. చిన్నప్పటి నుంచీ బీడీలు చుట్టాను. నెలకు రెండువేలు సంపాదించినా గగనమే. మా ఆయన పవన్ బంగారం పనిచేస్తారు. అయిదేండ్ల నుంచీ బీడీల పని అంతంత మాత్రమే ఉంది. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. ఏడాది క్రితం గ్రీన్ నీడిల్ సంస్థలో చేరాను. నెలనెలా ఠంచనుగా జీతం వస్తుంది' అంటున్నది కిరణ్మయి. 'మాది నేతకుటుంబం. నా భర్త వేణు సాంచాల పని చేస్తుండే. ఏడాది కింద ఆరోగ్యం బాగా లేక చనిపోయిండు. ఇద్దరు కూతుళ్లున్నారు. నాకు బీడీల పని తప్ప ఇంకోటి రాదు. ఆ కంపెనీ కూడా సరిగా నడుస్తలేదు. ఏడాదిన్నర కింద మా గల్లీకొచ్చిన కేటీఆర్‌ను మహిళలమంతా కలిసి ఏదన్న పని ఇప్పియ్యమన్నం. ఒకరు, ఇద్దరు కాదు. పదివేల మందికి ఉపాధి కల్పిస్తానన్నడు. అన్నట్లే అప్పారెల్ పార్కులో మిషన్ కుట్టే పని కల్పించిండు. వచ్చిన జీతంతో ఇద్దరు బిడ్డలను చదివిస్తున్న' అంటూ తన జీవితంలో వచ్చిన మార్పును వివరించింది జడల పద్మ. నిజమే, సిరిసిల్ల మహిళలు పిల్లల చదువులకు పెద్దపీట వేస్తున్నారు. సంపాదనలో కొంత భాగం అందుకే కేటాయిస్తున్నారు. ఎందుకంటే, వాళ్లలో చాలామంది చదువులు పేదరికం కారణంగా పదో తరగతి దగ్గరే ఆగిపోయాయి. తమ పిల్లలైనా పెద్ద చదువులు చదవాలని వాళ్ల ఆశ. ఆ కలలను గ్రీన్ నీడిల్ కొలువు నిజం చేస్తున్నది. మునుపటితో పోలిస్తే మహిళల ఆరోగ్యమూ మెరుగుపడింది. సమయానికి తింటున్నారు. సంపాదన పెరిగింది కాబట్టి పోషకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

అందులోనూ దాదాపుగా అందరివీ పొగచూరిన జీవితాలే. బీడీ పరిశ్రమలో పనిచేయడం అంటే.. ఊపిరితిత్తులను కష్టపెట్టడమే. పొగతాగడంలోని దుష్ప్రభావాలన్నీ ఉంటాయి. 'మాది మహారాష్ట్ర. నన్ను ఇక్కడికి ఇచ్చిండ్రు. సిరిసిల్లకు వచ్చినంకే బీడీలు సుట్టినా. తంబాకు వాసన పడక పోయేది. తలనొప్పి వచ్చేది. ఏడాది కింద టెక్స్‌టైల్ పార్కులో కుట్టు ట్రైనింగ్‌కు పోయిన. కంపెనీలో పని దొరికింది. మా ఆయన సాంచాలపై బతుకమ్మ చీరలు నేస్తుండు. నెలకు రూ. 15 నుంచి రూ. 20 వేల కూలీ వస్తుంది. నాకు రూ. 7500ల జీతం వస్తుంది. మంత్రి కేటీఆర్ దయవల్ల ఇద్దరం కలిసి సంపాదిస్తున్నం.


బీడీల పనికి దూరమైనంక నా ఆరోగ్యం మంచిగుంది' అని సంతోషంగా చెబుతుంది ఆడెపు ఉమారాణి. నేర్పించేవాళ్లు ఉండాలేకానీ.. ముదితల్ నేర్వగరాని విద్యల్లేవు. బీడీలు చుట్టిన చేతులే ఇప్పుడు.. కుట్టు మిషన్‌ల మీద అద్భుతాలు చేస్తున్నాయి. రెండేండ్ల క్రితం వరకూ బానోతు సుజాత అందరిలాంటి మహిళే. కుట్టు శిక్షణ ఆమెలోని నిపుణురాలిని ప్రపంచానికి పరిచయం చేసింది. ఇప్పుడు, ఆమె కత్తెర పట్టుకుంటే.. కటింగ్ పక్కాగా జరిగిపోవాల్సిందే. తేడా రాదు. లోపం ఉండదు. టెక్స్‌టైల్ పార్క్‌లోని ఒక్కో మహిళ జీవితమూ ఓ గెలుపు కథే.

# ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు కుబేరుల పిల్లలకేనా?..









ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు కుబేరుల పిల్లలే చేయాలా? లేదు. నిఫ్ట్‌ను తలపించే సంస్థలు రాజధానిలోనే ఉండాలా? కానే కాదు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు తమదైన కళా ప్రతిభతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అంతర్జాతీయ పత్రికలకు ముఖచిత్రాలు ఇస్తున్నారు. జాతీయ వేదికల మీద సత్తా చాటుతున్నారు.సంప్రదాయ చదువులు విద్యార్థులను పరాధీనులను చేస్తున్నాయి. గుమస్తా కొలువులకు మాత్రమే పనికొచ్చేలా తీర్చిదిద్దుతున్నాయి. కాబట్టే, తెలంగాణ సర్కారు.. సృజనాత్మక విద్యకు పెద్దపీట వేస్తున్నది. అందుకు నిలువెత్తు సాక్ష్యం.. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని.. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటైన ఫైన్ ఆర్ట్స్ అకాడమీ. ఇక్కడ 150 మంది విద్యార్థినులు తమకు ఆసక్తి, అభిరుచి ఉన్న రంగంలో శిక్షణ పొందుతున్నారు. ఫ్యాషన్ డిజైనింగ్,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, ఇంటీరియర్ డెకరేషన్, ఫొటోగ్రఫీ, డిజిటల్ ఇమేజింగ్.. దేనికదే ప్రత్యేకం. ఒక్కో విద్యార్థి మీదా రూ.15 లక్షలు నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నది సర్కారు. అత్యా ధునిక ల్యాబొరేటరీ సిద్ధం చేశారు. ఎగ్జిబిషన్‌లు, పోటీలకు వెళ్లాలనుకునేవారికి సకల వసతులూ కల్పిస్తారు. ఆ సృజనాలయం సానబట్టిన ఆణిముత్యమే గుగులోతు మమత.సిరిసిల్ల ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో ఫొటోగ్రఫీ కోర్సు చేస్తున్న మమతకు ఈ మధ్యే అంతర్జాతీయ గుర్తింపు లభించింది. తను తీసిన ఓ గిరిజన మహిళ ఫొటోను ఫ్యాషన్ మ్యాగజైన్ 'వోగ్ ఇటాలియా' ముఖచిత్రంగా ప్రచురించింది. మంత్రి కేటీఆర్ ఆ కవర్ పేజీని ట్విట్టర్‌లో పోస్ట్ చేసి మరీ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందించారు. కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, బంజెపల్లి మమత సొంతూరు. తనకు బాల్యం నుంచీ ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో చేరతానంటే.. మొదట అమ్మ బుజ్జి వద్దన్నది. నాన్న కీమ నాయక్ మాత్రం ప్రోత్సహించారు. దీంతో తల్లి కూడా కాదనలేకపోయింది. చదువులో భాగంగా ఫొటోగ్రఫీ అధ్యాపకుడు రఘు థామస్ ఓ అసైన్‌మెంట్ ఇచ్చారు. సొంతూరి ఆత్మను ఆవిష్కరించే ఛాయాచిత్రాలు తీసుకురమ్మని సూచించారు.ఆ ప్రాజెక్ట్‌లో భాగంగా తన నాయనమ్మ ఫొటోలనూ తీసింది మమత. ఫొటో కోసం ఎంచుకున్న కోణం, చీకటి వెలుగులు, నేపథ్యం.. రఘు థామస్‌కు ఎంతో నచ్చాయి. తనే చొరవ తీసుకుని అంతర్జాతీయ ఫ్యాషన్ మ్యాగజైన్‌కు పంపారు. వెంటనే అది ప్రచురితం కావడంతో మమత ఆనందానికి అవధులు లేకుండా పోయింది. "నేను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్నప్పుడు.. నాన్న కళ్లలో ఆనందం చూశాను. నన్ను ఎగతాళి చేసినవారికి చెంప ఛెళ్లు మనిపించే సమాధానం ఇవ్వగలిగాను. భవిష్యత్తులో ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకోవాలని నా కోరిక. పోర్ట్రెయిట్ ఫొటోగ్రఫీ మీదా ఆసక్తి ఉంది. తల్లిదండ్రులు, గురువు రఘుథామస్, ప్రిన్సిపల్ రజని, ఇతర అధ్యాపకులకు కృతజ్ఞతలు" అంటున్నది మమత.

### ఆణిముత్యాలు అనేకం

ఈ ఆవరణలో క్లిక్ క్లిక్ పాఠాలు నేర్చుకున్న సిద్దం మౌనిక అరకులో జరిగిన జాతీయస్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్‌లో పాల్గొన్నది. ల్యాండ్ స్కేప్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలం, కన్నాపూర్ తన స్వగ్రామం. ఇక్కడి విద్యార్థులు అనిత, శ్రుతి ముంబైలో జరిగిన జాతీయ స్థాయి ఇంటీరియర్ డెకరేషన్ సదస్సులో పాల్గొన్నారు. ఇద్దరి స్కెచింగ్‌లకూ ప్రశంసలు వచ్చాయి. అకాడమీ విద్యార్థుల ప్రతిభను గుర్తించిన కలెక్టర్ వేములవాడలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయం ఇంటీరియర్ డెకరేషన్ బాధ్యతలు అప్పగించారు. ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులైతే.. తమ డ్రెస్‌లు తామే డిజైన్ చేసుకుని.. హ్యామ్స్‌టెక్ విశ్వవిద్యాలయంలో క్యాట్‌వాక్ చేశారు. రేపటి ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలేది వీళ్లే. ఫొటోగ్రఫీ ముఖచిత్రాన్ని మార్చేది వీళ్లే. పికాసోలకు సవాలు విసిరేదీ వీళ్లే.

### సర్కారు ప్రోత్సాహం

ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్.. అన్నిటిలోనూ మా విద్యార్థులు ఆణిముత్యాలే. ఏ వర్క్‌షాప్‌కు వెళ్లినా తమదైన ముద్ర వేస్తున్నారు. ఏ పోటీలో పాల్గొన్నా ఏదో ఒక బహుమతితో తిరిగొస్తున్నారు. ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తున్నది.

# అతివలను మంత్రముగ్ధుల్ని చేస్తున్న రెయిన్ బో జువెలరీ..







చిరుజల్లులు కురిసేవేళ.. హరివిల్లులు విరిసేవేళ..అందమంతా ఆమె కళ్లలోనే ఉందేమో అనిపించేంత ఆశ్చర్యం. తనకే సొంతమనుకున్న ఇంద్రధనుస్సు రంగులన్నిటినీ ఆకాశం ఆచ్ఛాదనగా వేసుకుందేమో అనుకునేంత సంభ్రమం. అందుకే హరివిల్లు నగజల్లులు ఆమెపై కురిసేలా ఎన్నో సోయగాలు ముస్తాబవుతున్నాయి. 'రెయిన్ బో జువెలరీ' చినుకు తడికి చిగురు తొడుగుతున్నది.ఆకాశంలో అగుపించే సప్తవర్ణాలూ సంక్రాంతి ముగ్గును తలపిస్తాయి. సౌందర్యానికి సరిలేని చిరునామాగా అనిపిస్తాయి. వృత్తలేఖినితో గీయకపోయినా ఆ కోణంలో అణువంత కూడా అపభ్రంశం ఉండదు. ఒక్కో ప్రఖ్యాత చిత్రకారుడూ తన ప్రతిభను చూపుతూ గీసినట్టు ప్రతిసారీ ఆ రంగుల మేళవింపులో వినూత్నతే. అందుకే ఆ అందం ఆభరణానికి అచ్చమైన జోడీ అయింది. హరివిల్లు నగలు అతివకు చేరువయ్యాయి. ఇంద్రధనుస్సు ఆభరణాలు మగువ హృదిని మృదువుగా ముద్దాడాయి.ఆమె కోసం మలిచే ఆ సొమ్ముల్లో చెవి లోలాకులు, చేతి గొలుసులు చక్కనైన వన్నెల్లో, మరెన్నో నగిషీల్లో మెరిసిపోతున్నాయి. మెడలో నగగా వేలాడే ఇంద్రధనుస్సుకు ఎనామిల్ సోకులూ, రాళ్ల సొంపులూ తోడవుతున్నాయి. అందమైన హస్తాలకు అంగుళీకమైన హరివిల్లు కొండను అద్దంలో చూసిన అనుభూతిని కలిగిస్తుంది. పచ్చ బంగారమైనా, కాకి బంగారంతో తయారైనా కాంతకు కాంతులద్దడమే ఈ విల్లు విరిసిన బాణపు లక్ష్యం. అది చేరిందీ లేనిదీ అలంకరించుకుంటేనే అర్థమవుతుంది మరి!

# సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు..

వినూత్న ఆవిష్కరణ చేసిన గుంటూరు అమ్మాయి రోగం భయంకరమైంది. వైద్యం ఖరీదైంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఇబ్బందికరమైనవి. అసలు రోగమే రాకుండా, దవాఖానలో కాలుపెట్టాల్సిన అవసరమే లేకుండా హాయిగా బతకాలంటే ఒకటే మార్గం. తరచూ రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం. సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు.. వినూత్న ఆవిష్కరణ చేసిన గుంటూరు అమ్మాయిరోగం భయంకరమైంది. వైద్యం ఖరీదైంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఇబ్బందికరమైనవి. అసలు రోగమే రాకుండా, దవాఖానలో కాలుపెట్టాల్సిన అవసరమే లేకుండా హాయిగా బతకాలంటే ఒకటే మార్గం. తరచూ రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం. ఆ ప్రయత్నంలో ఆర్క రీసెర్చ్ సంస్థ వ్యవస్థాపకురాలు గాయత్రి తిరుగులేని ఆవిష్కరణలు చేశారు.
%కొన్నిసార్లు గాయాలు స్ఫూర్తినిస్తాయి.

చేదు అనుభవాలు దిశానిర్దేశం చేస్తాయి. గాయత్రి ఇంట్లో మెడిసిన్ చదివిన వారు ఉన్నారు. కానీ, ఎవరూ ఆమె తండ్రి అనారోగ్యాన్ని తొలిదశలో గుర్తించలేకపోయారు. ఆయన మరణాన్ని ఆపలేకపోయారు. శాశ్వతంగా దూరమైపోయిన నాన్న జ్ఞాపకాలే.. ఆమెను కొత్త ప్రపంచం వైపు అడుగులు వేయించాయి. తనకు సంబంధం లేని రంగంవైపు పరుగులు పెట్టించాయి. రోగం వచ్చాక వైద్యం చేయడం కంటే.. రాకుండా జాగ్రత్త పడటంతోపాటు, రాబోయే ప్రమాదాన్ని ముందుగా గుర్తించే విప్లవాత్మక సాంకేతికతను రూపొందించే దిశగా ప్రోత్సహించాయి.

ఓ సర్జన్ సాయంతో తన డేటా అనలిస్ట్ అనుభవాన్ని జోడించి సూది గుచ్చకుండానే డయాబెటిస్, గుండె వ్యాధుల తీవ్రతను పసిగట్టే టెక్నాలజీని ఆవిష్కరించారు గాయత్రి.కంపెనీని స్థాపించిన నాలుగేండ్లలోనే ముంబై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు వ్యాపారాన్ని విస్తరించారు. ఇప్పటివరకు పన్నెండు వేల మందిని పరీక్షించారు. భవిష్యత్తులో రాబోయే టైప్-2 డయాబెటిస్, హృద్రోగాలకు సంబంధించి.. 90 శాతం కచ్చితమైన అంచనాతో హెల్త్ ప్రొఫైల్ అందిస్తూ హెల్త్ కేర్ రంగం మీద తనదైన ముద్ర వేస్తున్నారు.. ఆర్క రీసెర్చ్ సంస్థ వ్యవస్థాపకురాలు గాయత్రి. ఆ జ్ఞాపకాలను, అనుభవాలు ఆమె పంచుకుంటున్నారిలా.. "గుంటూరు స్వస్థలమే అయినా.. హైదరాబాద్, బెంగళూరుతో ఎంతో అనుబంధం ఉంది. అమ్మ నిర్మల, నాన్న బ్రహ్మాచారి.. ఇద్దరూ ఉపాధ్యాయులే. ఇంజినీరింగ్ తర్వాత అమెరికాలో ఎంబీఏ చేశాను. ఆ తర్వాత కొన్ని బహుళజాతి సంస్థలకు డేటా అనలిస్ట్‌గా వ్యవహరించాను. ఇండియాకు తిరిగొచ్చాక డిజిటెంట్ కన్సల్టెన్సీ ప్రారంభించాను. సరిగ్గా అప్పుడే.. అప్పటికే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నాన్న బ్రెయిన్ స్ట్రోక్‌తో దూరమయ్యారు. ఆ కుదుపు నన్ను హెల్త్ కేర్ రంగం వైపు అడుగులు వేసేలా చేసింది. ఆర్క రీసెర్చ్ సెంటర్ ప్రారంభానికి నాంది పలికింది.

### రోగాల తీవ్రతను పసిగట్టేలా..

డయాబెటిస్, గుండె వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తాయి. ప్రాణాలను కబళిస్తాయి. అలాంటి రుగ్మతలను గుర్తించాలంటే ప్రీ-డయాగ్నొసిస్ అవసరం. భవిష్యత్తులో రాబోయే రోగాలను ముందుగానే పసిగట్టే మార్గాలను వెతుకుతున్న తరుణంలో.. బయో మెడికల్ ఇంజినీరింగ్ నిపుణులు జయంతి రాసిన ఓ ఆర్టికల్ నా ఆశలకు ఊపిరి పోసింది. తక్షణమే ఆమెను సంప్రదించాను. సానుకూలంగా స్పందించారు. ఆలోచనలను పంచుకున్నారు. తనవంతు సహకారం అందించారు. డేటా అనాలసిస్‌లో నా అనుభవాన్ని జోడించి.. ఏఐ (కృత్రిమ మేధ) సైంటిస్ట్ సమీర్‌తోపాటు కొందరు మిత్రులతో కలిసి ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్ సాఫ్ట్‌వేర్ రూపొందించాను. దీన్ని థర్మల్ కెమెరాలో ఇన్‌స్టాల్ చేసి ప్రాథమికంగా 250 మందిపై ప్రయోగం చేశాం. వాళ్లకు రక్త, అల్ట్రా సౌండ్ పరీక్షలు కూడా చేయించాం. ఆ గణాంకాలతో పోల్చినప్పుడు, 95 శాతం కచ్చితమైన ఫలితాలు వచ్చాయి. దీంతో మా ఆవిష్కరణ మీద మాకు నమ్మకం కలిగింది. జనంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాం.

### సూది గుచ్చకుండానే

చాలామంది మెడికల్ టెస్టులు అంటే రక్తం తీయడం, ఎక్స్‌రే తీసుకోవడం మాత్రమే అనుకుంటారు. దీంతో భయపడిపోతారు. మా టెక్నాలజీతో సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు చేయవచ్చు. సెకనుకు 30-35 చొప్పున, నిమిషానికి 1800-2000 ఫొటోలను తీయగల టెక్నాలజీతో.. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నరాలు, వాటిలో రక్తప్రసరణ వేగం, థర్మల్ స్క్రీనింగ్‌లో వచ్చే సిగ్నల్స్ ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కనిపెట్టగలం. ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్‌ను నేరుగా మొబైల్ లేదా ఈమెయిల్‌కు అందిం చవచ్చు. అతి తక్కువ సమయంలో, అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ మందిని పరీక్షించే అవకాశం ఉందిక్కడ. ఐఎస్ఓ ఆడిట్, క్లినికల్ ట్రయల్స్, పేటెంట్స్ వచ్చిన తర్వాతే మా వ్యాపారం మొదలైంది.



హైదరాబాద్‌లోని కిమ్స్, ముంబైలోని కింగ్ జార్జ్ హాస్పిటల్స్‌కు కూడా ప్రీ డయాగ్నొసిస్ సేవలను అందిస్తున్నాం. ఇప్పటివరకు 12 వేలకు పైగా టెస్టులు చేసి నాణ్యమైన ఫలితాలను అందించాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి లక్ష మందికి ప్రీ డయాగ్నొసిస్ పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంతో ఆర్క విస్తరణ ప్రణాళికలు రూపొందించాం. రూ. 150-350 ఖర్చుతో కంప్లీట్ డయాబెటిస్, కొలెస్ట్రాల్, హైపర్ టెన్షన్, గుండె సంబంధిత వ్యాధుల గుట్టు తేల్చుకోవచ్చు. అది కూడా శరీరానికి ఎలాంటి గాయం చేయకుండానే ఫలితాలు తెలుసుకోవచ్చు. భవిష్యత్తులో ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్‌కు మరింత ఆదరణ, డిమాండ్ పెరుగుతుందని మా నమ్మకం"